ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఒకటికి	పోస్టు ద్వారా ఒకటికి
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 344 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 155 విజయవాడ, డిసెంబర్ 7, 1968 శనివారం 6 పేజీలు 12 పైసలు

123430

గౌరవనీయులైన దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు
శ్రీ రుద్రరాజు రామలింగరాజు గారి
సమక్షమున నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోగల నూతనఆలయములో
9-12-68 తేదీన ఉదయం 9-43 గంటలకు
శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత
కోదండరామస్వామి వారి
విగ్రహప్రతిష్ఠ జరుగును గాన, భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.
రామాలయ-హనుమాన్ దేవాలయ కమిటీ,
విజయపురి (నాగార్జు).

చతుర్థ ప్రణాళికా కాలంలో అదనంగా 20 లక్షల ఎకరాలసాగు

మొత్తం పెట్టుబడిలో సగం విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పథకాలపై ఖర్చుకు ప్రభుత్వ సంకల్పం

("ఆంధ్రజ్యోతి") ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 6—

చతుర్థ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో అదనంగా 20 లక్షల ఎకరాల భూమిని సాగుక్రిందకు తీసుకొని రావాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు

చతుర్థప్రణాళిక ముసాయిదాను గురించి వివరిస్తూ రాష్ట్రంలో అదనంగా భూమిని సాగుచేయడానికి ప్రభుత్వం కాయకష్టులా కృషి చేయగలదని, ఇందుకు లోటుబడ్జెటు కైనా ప్రభుత్వం వెనుతీసుదోదని ముఖ్యమంత్రి స్పష్టం చెప్పారు.

ప్రణాళిక పెట్టుబడి

రాష్ట్ర చతుర్థ ప్రణాళిక పెట్టుబడి 650 కోట్ల రూపాయలలోను 350 కోట్ల రూపాయలు మిగిలిపోయిన పథకాలను పూర్తి చేయడానికి వినియోగించగలమని, కొత్త పథకాలను చేపట్టడానికి నూరుకోట్ల రూపాయలు మాత్రమే మిగులుతుందని అయన చెప్పారు.

మేజర్, మైనర్, ఇరిగేషన్ పథకాలకు వ్యయపరచవలసిన సొమ్ములో నూటికి 90 వంతులు మిగిలిపోయిన పథకాలను పూర్తిచేయడానికే వినియోగించవలసున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు.

పారిశ్రామికాభివృద్ధికి 46 కోట్ల రూపాయలు

పారిశ్రామికాభివృద్ధికి 46 కోట్ల రూపాయలు ఖర్చుచేయగలమని, ఇది మొత్తం పెట్టుబడిలో నూటికి ఏడు వంతులని అయన అన్నారు.

జిల్లాలలో పరిశ్రమలు విస్తరించాలని, ప్రతి జిల్లాలోను కనీసం వెయ్యి పారిశ్రామిక యూనిట్లు వుండాలని ముఖ్యమంత్రిఅన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక కార్యక్రమాన్ని రూపొందించడానికి అధికారులు, శాసన సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

చతుర్థ ప్రణాళికలో వ్యవసాయానికి అధికప్రాధాన్యమివ్వగలమని, విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పథకాలకు మొత్తం పెట్టుబడిలో నూటికి 50 వంతులు వ్యయపరచగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణాలో మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధులన్నింటిని చతుర్థ ప్రణాళికా కాలంలో తెలంగాణా అభివృద్ధికి ఖర్చు చేయగలమని అయన అన్నారు.

తెలంగాణా మిగులు నిధులు 32.5కోట్లు అని అంచనా వేసినప్పటికీ, తెలంగాణా అభివృద్ధికి ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రాలకు మరింతగా ఆర్థిక సౌకర్యాలు

రాష్ట్రాలకు మరింత ఎక్కువగా ఆర్థిక సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి వాదించారు.

రాష్ట్రాలలోని మంత్రిత్వశాఖలతో పోటీ పడేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖలను పెంచరాదని అయన అన్నారు.

కమ్యూనిటీ డెవలప్‌మెంట్, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, సహకారం వంటి శాఖలను ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ఉదహరించారు.

చతుర్థ ప్రణాళికలో రాష్ట్రాలకు 7500 కోట్లు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నవని అయన అన్నారు.

వస్తాయిలు, చక్కెర, పొగాకు అమ్మకంపై పన్ను వసూలు చేసే అధికారాలను తమకు అప్పగించాలని కూడా రాష్ట్రాలు కోరుతున్నట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పనరుత్పత్తి పెంచుకొనడానికిగల మార్గాలను వివరిస్తూ, సబ్సిడీలను రద్దుచేసినందువల్లనే ఆర్థిక చిక్కులు అన్నీ తొలగిపోవని అయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పన్ను డబ్బును పెట్టుబడిగా హద్దుదాటికి తీసుకొనవలసిన పర్యవసానాలనే రీతిలో ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

చతుర్థ ప్రణాళిక ముసాయిదాపై సభలో చర్చ సోమవారం ప్రారంభిస్తారు.

బలప్రయోగంద్వారా నేరోడీషియా సమస్య పరిష్కారం

ఇండియా వైఖరిని పునరుద్ఘాటిస్తూ రాజ్యసభలో ప్రధాని ఇందిరా గాంధి ప్రకటన

స్వాతంత్ర్యయోధుల మరణ శిక్షను అరికట్టలేకపోతే కామన్వెల్తు సమావేశాన్ని బహిష్కరించాలని పలువురి సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

రొడీషియా సమస్య బలప్రయోగం ద్వారా మాత్రమే పరిష్కారం కాగలదని ఇండియా భావిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పునరుద్ఘాటించారు.

మరణ శిక్ష విధింపబడిన 32 మంది రొడీషియా స్వాతంత్ర్య యోధులు తమపట్ల దాక్షిణ్యం చూపవలసిందిగా పెట్టుకున్న దరఖాస్తులను శ్వేతజాతీయుల మైనారిటీ ప్రభుత్వం త్రోసిపుచ్చడంపై ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చ సందర్భంలో ప్రధాని మాట్లాడుతూ, దక్షిణ రొడీషియా ప్రభుత్వం అమానుష, అవమానకర చర్యల వల్ల సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనతో తాము కూడా ఏకీభవిస్తున్నామని అన్నారు.

రొడీషియాపై ఆర్థిక ఆంక్షలు విధించినా, బ్రిటన్ ఎన్ని హామీలిచ్చినప్పటికీ స్మిత్ ప్రభుత్వం వైఖరిలో ఎట్టి మార్పు రాలేదని ప్రధాని అన్నారు.

ఈ విషయంలో ఐక్యరాజ్య సమితిలోను, త్వరలో జరగనున్న కామన్వెల్తు ప్రధానుల సభలోను ఇండియా చొరవ తీసుకోవాలని శ్రీ రాజ్‌నారాయణ్, మరికొంత మంది సభ్యులు కోరారు.

32 మంది రొడీషియా స్వాతంత్ర్య యోధుల మరణశిక్షను బ్రిటన్ విరోధించకూడదని పక్షంలో కామన్వెల్తు ప్రధానుల సభలో ఇండియా పాల్గొనరాదని అంతకు ముందు శ్రీ మోహన్ ధారియా (కాంగ్రెసు), శ్రీ చిట్టాబిసు (ఫార్వర్డుబ్లాక్) శ్రీ రాజ్‌నారాయణ్ (ఎస్. ఎస్. పి.), మరి పలువురు సభ్యులు కోరారు.

విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ దీనికి సమాధానం చెబుతూ స్మిత్ ప్రభుత్వాన్ని వదగొట్టవలసిన ప్రాథమిక బాధ్యత బ్రిటన్ దేనని ఇండియా పలుసార్లు పునరుద్ఘాటించినదని అన్నారు. అయితే ఆర్థిక కారణాలదృష్ట్యా సైనిక చర్య గైకొనడానికి బ్రిటన్ సిద్ధంగా లేదని అయన వివరించారు.

ఆర్థిక ఆంక్షలకు సంబంధించినంత వరకు తాను ఈ ఆంక్షలను నిజాయితీతో అమలుపరుస్తున్నామని బ్రిటన్ తెలియజేసినదని అయన అన్నారు.

అయితే దక్షిణ రొడీషియా దక్షిణాఫ్రికా పోర్చుగీసు లాలూచీ కావడంవల్ల ఆర్థిక ఆంక్షలు జయప్రదంకాలేదని శ్రీ సురేంద్రపాల్‌సింగ్ అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సభలో ఇండియా పాల్గొనరాదన్న మాదనను గురించి శ్రీ సింగ్ ప్రస్తావిస్తూ, ఈ సమావేశం సందర్భంలో రొడీషియా సమస్యపై ఇండియా అమెరికన్, దేశాలతో సంప్రతింపవలసి వుంటుందని అన్నారు.

స్టూడెంట్సుగౌరవార్థం ఏర్పాటుచేసినవిందులను ప్రభుత్వం బహిష్కరించవలసినదన్న శ్రీ రాజ్‌నారాయణ్ సూచనకు సమాధానమిస్తూ, అయన మన ఆహ్వానంపై ఇక్కడకు వచ్చారని, అతిథిపట్ల అమర్యాదగా ప్రవర్తించడం మన సంప్రదాయానికి విరుద్ధమని ఉపమంత్రి స్పష్టంచేశారు.

డాక్టర్ బి. కె. నాయక్ రాజీనామా ఆమోదం సముచితమేనా?

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల ప్రశ్న

హైదరాబాద్, డిసెంబర్ 6 — ఒక ఆఫీసర్ పై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి యాంటీకరప్షన్ బ్యూరో విచారణ జరుపుతుండగా అయన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించడం సముచితమేనా?

ఈ ప్రశ్న నేడు రాష్ట్ర శాసనసభలో ఉదయించింది. ఉస్మానియా మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కె. నాయక్ విద్యార్థుల ప్రవేశం విషయంలో అక్రమాలు జరిపినట్టు వచ్చిన ఆరోపణలను యాంటీ కరప్షన్ బ్యూరో దర్యాప్తు జరుపుతుండగా అయన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించడంలో ఔచిత్యాన్ని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వంపై ఢిల్లీనుంచి ఒత్తిడి చేసినట్టు వారు ఆరోపించారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఆమోదించడంలో ప్రభుత్వ తర్కాన్ని సమర్థిస్తూ, ఆరోపణలు ఋజువు చేయడం జరిగితే కేసు విచారణ జరపడానికి ప్రభుత్వం వెనుతీసుకోలేదని తెలిపారు.

తన ప్రభుత్వంపై ఎవరు ఒత్తిడి చేయలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఆఫీసర్లపై వచ్చిన ఆరోపణలు దర్యాప్తు జరుగుతున్నప్పుడు వారిని సస్పెండు చేయడం ప్రభుత్వం ఆదారమని తెల్పుతూ, ఈ కేసును అట్టి విషయం నుంచి ఎందుకు మినహాయించవలసి వచ్చినదో తెలపాలని సభ్యులు కోరారు.

అంతట ఈ సమస్యను చర్చించగోరిన పక్షంలో వియమావళి కింద తీర్మానాన్ని ప్రతిపాదించాలని సభ్యులకు స్పీకర్ సలహా నిచ్చారు.

ఎరువుల విక్రయానికి పర్మిట్లు మంజూరు

అప్లయి చేసినవారందరికీ ఇవ్వగలమని శాసన మండలిలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 6—

ఎరువుల వ్యాపారానికి కోరినవారందరికీ పర్మిట్లు మంజూరు చేయనున్నట్టు వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు శాసన మండలిలో చెప్పారు

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రానికి ఎరువులు విరివిగా సరఫరా అవుతున్నవని. స్వేచ్ఛా మార్కెట్టులో ఎరువుల అమ్మకం వల్ల ఎరువుల విక్రయం పెరగడం మాత్రమేగాక రైతులకు తక్కువ ధరలకు కూడా లభ్యం కాగలవని అన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ రాజమండ్రిలోని మూడు కంపెనీలు నాగార్జున సాగర్ కిసాన్ ఫెరిలైజర్సు, శ్రీ మధుసూదనరెడ్డి, ఎస్. కమల—నిమ్మీ కంపెనీలు కావలసినన్నారు

అట్టికంపెనీలు లేవనికమర్షియల్ టాక్సు ఉద్యోగులు జరిపిన దర్యాప్తువల్ల రుజువైనట్టు ప్రభుత్వానికి సమాచారం అందలేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

ఆ కంపెనీలు తగిన రుసుం చెల్లించి, వ్యవసాయ శాఖ ఉద్యోగులు వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇచ్చిన తర్వాత మాత్రమే వాటికి పర్మిట్లు ఇవ్వడం జరిగినదని అయన అన్నారు.

ఆ కంపెనీలు నిజమైనవో కావో తెలుసుకొనడానికి దర్యాప్తు జరపాలన్న సూచనను అయన తిరస్కరించారు. కుల, మత, స్త్రీ పురుష విభేదాలు లేకుండా వారు ఏ రాజకీయ పక్షానికి చెందినవారని వివక్ష లేకుండా పర్మిట్లు ఇస్తున్నామని వ్యవసాయ మంత్రి అన్నారు.

శ్రీ పి. రంగారెడ్డి: "ఎస్. కమలా ఫరమ్ కదా. దానికి లింగ భేదం ఎలా వుంటుంది?" (సభలో నవ్వులు)

కోటేశ్వరరావు: రూల్స్‌లోనే ఏమైనా లొసుగులు వున్నాయేమో?

తిమ్మారెడ్డి: లొసుగులు వున్నాయో, తొసుగులువున్నాయో, పొసుగులువున్నాయో మీరు రూల్స్ చదవకుండా అడిగితే ఎలా చెబుతాను. వాటిని చదవండి లోపాలు వుంటే చెబితే పరిచేసుకొంటాము.

ఎరువుల ఏజన్సీలపట్ల అన్ని తరగతుల సభ్యులకు రూల్స్, అవసరమైన పారాలు పంపగలమని మంత్రి వాగ్దానం చేశారు. "మీరు మీ మిత్రులకు అ వ్యాపారం చేయమని చెప్పండి. రూల్స్‌లో లొపాలు ఏవైనా వుంటే మాతో చెప్పండి" అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

కంబోడియా సరిహద్దు పొడవునా భీషణ సమరం

వైగాన్, డిసెంబర్ 6—గత వారంలో కంబోడియా సరిహద్దు పొడవునా భీషణ సమరం జరిగింది. ఈ పోరాటంలో 228 మంది అమెరికన్‌లు మరణించారు. గత రెండు మాసాలలోను ఇంతమంది అమెరికన్‌లు మరణించలేదు.

గత వారంలో జరిగిన పోరాటంలో ఉత్తర వియత్నాం సైనికులుగాని, గెరిల్లాలు గానికనీసం 600 మందికి పైగామరణించారు.

బెనారస్ యూనివర్శిటీ విద్యార్థుల అల్లర్లు

పోస్టల్ వ్యాన్‌కు, లైబ్రరీ కౌంటర్‌కు నిప్పు

వారణాసి, డిసెంబర్ 6—

బెనారస్ హిందూ యూనివర్శిటీ విద్యార్థులు కోపోద్రిక్తులై నేడు బోటనీ డిపార్టుమెంట్ దగ్గర ఒక పోస్టల్ వ్యాన్‌కు నిప్పు పెట్టారు.

యూనివర్శిటీ సెంట్రల్ లైబ్రరీ కౌంటర్‌ను, కొన్ని పైళ్ళు, డాక్యుమెంట్లను కూడా విద్యార్థులు తగులబెట్టారు, లైబ్రరీని విధ్వంసం చేశారు.

విద్యార్థులు తమ యూనివర్శిటీ వర్క్స్ డిపార్టుమెంట్ రోలర్ మెషిన్‌కు కూడా నిప్పంటించారు. రాళ్ళవర్షం కురిపించారు. పోలీసులతో, పి. ఎ. సి. సిబ్బందితో తలపడ్డారు. పార్శ్వతికవు సమ్మె జరపవలసిందిగా నేడు విద్యార్థులు కోరారు. వివరాలు ఇంకా అందలేదు.

తెలంగాణా మిగులు నిధులను ఆ ప్రాంతం అభివృద్ధికే ఖర్చు చేయడానికి నిర్ణయం

ప్రణాళికపై సోమవారం నుంచి అసెంబ్లీ చర్చ

("ఆంధ్రజ్యోతి") ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 6—

విశాఖపట్నం జిల్లాలో బంజరుభూముల పంపిణీ

అసెంబ్లీలో తిరిగి ప్రకటన

("ఆంధ్రజ్యోతి") ప్రతినిధి

హైదరాబాద్, డిసెంబర్ 6—విశాఖపట్నం జిల్లాలో బంజరుభూములను రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి బంధువులకు పంపిణీ చేశారన్న విషయం అసెంబ్లీలో నేడు మరొకసారి చర్చకు వచ్చింది

ఈ సమస్యను గత అయిదు,ఆరు సంవత్సరాలుగా ప్రస్తావిస్తున్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కమ్యూనిస్టు ఎమ్మెల్యే శ్రీ కె. గోవిందరావులు నేడు సభలో దాన్ని గురించి సమాచారం అందజేయాలని కోరగా ఆ భోగట్టాలు వచ్చే సోమవారంనాటికి సభవారికి అందజేయగలనని రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు చెప్పారు.

మంత్రి నేడు సభలో ఒక ప్రకటనచేస్తూ 74 ఎకరాల బంజరు భూమిని మర్రిపాలెం గ్రామంలో శ్రీమతి మంతెన రమణాయమ్మ అనే వ్యక్తికి మంజూరు చేసినట్టు చెప్పగా, ఇతర జిల్లాలకుచెందిన వ్యక్తులకుప్రభుత్వం బంజరు భూములను మంజూరు చేయడంలో ఔచిత్యమేమిటని శ్రీ గోవిందరావు ప్రశ్నించారు.

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బంజరు భూములను మంజూరు చేయడంలో రెవిన్యూబోర్డుపై ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి తన ఎలుకుబడిని వినియోగించారని అయన ఆరోపించారు.

ఆ సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సభ్యులు తీవ్రమైన (వైల్డ్) ఆరోపణలు చేయరాదని కోరారు. తీవ్రమైన ఆరోపణలుచేసి, పేర్లు ఉదహరించడం సముచితంకాదని అయనచెప్పారు.

శ్రీ వావిలాల మాట్లాడుతూ, ఈ సమస్యను తాను ముందుగా 1962 లో లేవనెత్తానని, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి దానిపై దర్యాప్తు జరవగలనని హామీ నిచ్చారని, అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏమీ జరగలేదని అన్నారు.

తమ ఆరోపణలు ఏ విధంగా తీవ్రమైనవో ముఖ్యమంత్రి రుజువు చేయాలని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు సవాలు చేశారు.

దానిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ అట్టి సవాలు చేయడం ఆదారం కాదని అన్నారు.

ఈ ఆరోపణలు తీవ్రమైనవని ముఖ్యమంత్రి ఎలా అంటున్నారు? అని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ప్రశ్నించగా 'మైల్డు కానిదే వైల్డు' అని ముఖ్యమంత్రి సమాధానం చెప్పగా "సవాలు అంటే సహేతుకమైన"దని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

రాజ్యాంగ సవరణ బిల్లు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో భిన్నాభిప్రాయాలు

సెలెక్టు కమిటీకి లేదా ప్రజాభిప్రాయానికి పంపించాలని శ్రీమతి కృపలానీ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 6—

శ్రీనాథ్‌పాయ్ తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో తిరిగి నేడు చర్చ కొనసాగినప్పుడు భిన్నాభిప్రాయాలను సభ్యులు వెలిబుచ్చారు.

శ్రీ సీతారామ్ కేసరి బిల్లును సమర్థించగా, దేశంలో సోషలిజం మనగలగాలంటే ప్రాథమిక హక్కుల అధ్యాయంలోని ఆస్తి హక్కు లను సంబంధించిన నిబంధనలను వేరుచేయాలని శ్రీ మోహన్ ధారియా అభిప్రాయం వెలిబుచ్చారు.

సుప్రీం కోర్టు తన తీర్పును పునర్విచారణ చేసుకొనేదాకకీలుగా "వేచిచూడు" విధానాన్ని అనుసరించాలని శ్రీ వి. కె. పి. సిన్హా సూచించారు, కాని, ప్రస్తుత వివాదం పరిష్కరించడానికి శ్రీమతి సుచేతా కృపలాని రెండు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు.

ప్రభుత్వం శ్రీ మధులిమాయె తెచ్చిన సవరణనైనా ఆమోదించాలి లేదా బిల్లును సెలెక్టు కమిటీకైనా పంపించాలని ఆమె సూచించారు. రెండవ మార్గాన్ని గనుక అనుసరించినట్టయితే, ప్రజల యితర ప్రాథమిక హక్కులు రక్షించేందుకు ఆర్డినెన్సులు తీసుకోడానికి వీలుకలుగుతుందన్నారు.

ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని, ఆస్తికి సంబంధించిన విషయాలు మినహా, సవరించే బిల్లుపై, ఉభయ పార్లమెంటరులు ఎటూ తేలకముందే, ప్రజాభిప్రాయం తీసుకోవాలని శ్రీ లిమాయె సవరణ కోరుతున్నది బిల్లులోని సూత్రాలను మెజారిటీ ఓటుతో ఆమోదించాలని కూడా అయన కోరారు.

శ్రీ ఖుర్షిద్ హసన్ విడుదలకు పశ్చిమ పాక్ గవర్నర్ ఉత్తర్వు

కరాచీ, పాకిస్తాన్, డిసెంబరు 6—రావల్పిండిలోని పీపుల్సు పార్టీ కన్వీనర్ శ్రీ ఖుర్షిద్ హసన్‌ను విడుదల చేయవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు ఉత్తరువులు జారీ చేశారు.

పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద శ్రీ ఖుర్షిద్ నవంబరు 11 వ తేదీ శ్రీ జి. ఎ. భుట్టోతో పాటు అరెస్టు చేయబడ్డారు.

తూర్పు పాకిస్తాన్ పట్ల అయూబ్ ప్రభుత్వ వైఖరి

సర్గోధా (పశ్చిమ పాకిస్తాన్) డిసెంబర్ 6— అయూబ్‌ఖాన్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ పట్ల దృక్పథాన్ని అవలంబిస్తున్నదని పాకిస్తాన్ మాజీ వైమానిక దళాధికారి నిఎయిర్‌మార్షల్ అర్జన్‌ఖాన్ నిన్న ఆరోపించారు.

రాజకీయ అధికారంలో తూర్పు పాకిస్తాన్‌కు తగు వాటా నివ్వాలని అయన ఉద్ఘాటించారు



మంచి పొగాకుతో మంచి సిగరెట్టు

పనామా
ఒక మంచి సిగరెట్టు

నిపుణులచే శ్రేష్ఠమైన మంచి సువాసనగల క్రొత్త వర్జినియా పొగాకులను ఏరి చేయబడినది. అది మీ పనామా. అనుభవించి ఇతరులకు ఇచ్చుటకూ తగినది.



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 58
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) - 67) Tai Greens' Advtg.

1968 డిసెంబర్ 7 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర బహుళ విదియ
విదియ : ఉ॥ 9_38 అనురాధ : సా॥ 6_18
వర్జ్యం : లేదు

* * *

1968 డిసెంబర్ 8 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర బహుళ తదియ
తదియ : సా॥ 12_01 పునర్వసు : రా॥ 9_03
వర్జ్యం : ఉ॥ 7_40 నుంచి 9_27 వరకు తె॥ 5_54

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కేంద్రం, రాష్ట్రాల అధికారాలు

క్రిందటి జనరల్ ఎన్నికల తరవాత నుంచి కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాల సమస్య దేశంలో నలుగుతున్నది పార్లమెంటులో, రాష్ట్ర శాసనసభలలో, కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ఈ సమస్య ప్రస్తావన తరుచుగా వినవస్తున్నది. ముఖ్యంగా కాంగ్రెసేతర పక్షాలు, వాటిలో కూడా వామపక్షాలు ఈ సమస్యను ఎక్కువగా లేవదీస్తున్నాయి.

కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య అభిప్రాయభేదాలు రావడం ఇటీవలే కాదు ఎప్పుడూ వున్నదే అయితే, కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా కాంగ్రెసు ప్రభుత్వాలే వున్నంత కాలం ఈ విభేదాలు పెద్దగా రచ్చకెక్క లేదు. మొత్తంపై సర్దుబాట్లు జరుగుతూ వచ్చాయి.

ఇప్పుడు అలాకాదు. నాల్గవ జనరల్ ఎన్నికల ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు నెలకొన్నాయి. ఇవి కేంద్రంతో తమ విభేదాలకు అధిక ప్రాధాన్యమివ్వడం మొదలు పెట్టాయి తాము కాంగ్రెసేతర పక్షాలకు చెందినవైన కారణంచేత. కేంద్రం తమ్ము చిన్నచూపు చూస్తున్నదని, తమ రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నదని వాటి వాదం.

ఈ అన్యాయాన్ని పరిహరించడానికి రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలివ్వాలని కూడా అవి వాదించడం మొదలు పెట్టాయి ఇండియాలో నిజమైన ఫెడరల్ వ్యవస్థ, నిజమైన ప్రజాస్వామ్యం నెలకొనడానికి గాను, విదేశాంగ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్లు, మొదలైన కొద్ది అధికారాలను మాత్రం కేంద్రం వుంచుకొనాలని, మిగిలిన వాటిని రాష్ట్రాలకు విడిచిపెట్టాలని కోరుతూ మొన్న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో శ్రీ వావిలాల ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం ఈ వాద ధోరణికి చెందినదే

ఈ మార్పును చేయాలంటే రాజ్యాంగాన్ని సవరించడం అవసరం. మన రాజ్యాంగంలో ఫెడరల్, యూనిటరీ లక్షణాలు రెండూ వున్నాయి అయితే అంతిమాధికారాలను కేంద్రానికే అప్పగించడం జరిగింది బహుభాషలు, మతాలు, వేర్వేరు ప్రాంతీయ ప్రయోజనాలుగల భారత దేశపు ఏకత్వాన్ని సంరక్షించడానికి, రాజ్యాంగాన్ని ఈవిధంగాదాని నిర్దేశాలు రూపొందించారు.

దీన్ని తారుమారుచేసి, రాష్ట్రాలకే తుది అధికారాలను ప్రసాదించడమంటే కేంద్రాన్ని నిర్వీర్యం చేయడమే దేశం తునాతునకలు కావడానికి మార్గం చేయడమే.

కేంద్రంవల్ల రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్నమాట నిజమైతే, దాన్ని పరిష్కరించడానికి ఇతర రాజ్యాంగబద్ధమైన మార్గాలను వెదకాలి అంతేగాని, కేంద్రాన్ని బలహీనం చేయడం ఇందుకు మార్గం కాబోదు. కేంద్రంలో ప్రభుత్వం ఎక్కడినుంచో వచ్చి పరిపాలిస్తున్నట్టిది కాదు వివిధ రాష్ట్రాలలోని ప్రభుత్వాలను ఎన్నుకున్న ప్రజలే దాన్ని కూడా ఎన్నుకున్నారు ఈనాడు కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం వున్నంత మాత్రాన, దాని అధికారాలను తగ్గించాలని వామపక్షాలు వాదించడం సమంజసం కాదు పైగా అది దేశ ప్రయోజనాలకు హానికరం కూడా.

సముచిత వైఖరి

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టూవర్ట్ మొన్న న్యూఢిల్లీలో చేసిన ఒక ప్రకటన బ్రిటన్ వైఖరిలో మార్పుకు సూచన అయితే హర్షించవలసిందే

పాకిస్తాన్ భద్రతాసంఘంలో కాశ్మీర్ వివాదాన్ని లేవనెత్తితే బ్రిటన్ ఎవరిని సమర్థించబోదని ఆయన చెప్పారు.

కాశ్మీర్ వివాదం అంటూ నిజానికి లేదు ఉంటే, అది కాశ్మీర్‌లో కొంతభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమంగా ఆక్రమించుకొనడానికి సంబంధించినదే అది తన దురాక్రమణను ఉపసంహరించుకొనడానికి సంబంధించినదే.

కాని, కాశ్మీర్ వివాదం పేరుతో పాకిస్తాన్ ఇండియాతో కయ్యానికి కాలు దువ్వుతున్నది. కాశ్మీర్ భవిష్యత్తును ఇంకా నిర్ధారణ చేసుకోవలసి వున్నదంటున్నది. దీన్ని ఇండియా నిరాకరిస్తున్నది

ఈ తగాదాలో న్యాయశాస్త్ర దృష్టితో చూస్తే అన్యదేశాలు ఇండియాను సమర్థించాలి. అది ఇష్టం లేనప్పుడు తాటస్థ్యమైనా వహించాలి. అది, ఇది కాకుండా అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు కాశ్మీర్‌ను ఉభయదేశాల మధ్య వివాదగ్రస్త విషయంగా పరిగణించి, పాకిస్తాన్‌పట్ల మొగ్గు చూపడమే అపోహలకు కారణమైంది.

ముఖ్యంగా బ్రిటన్ పాకిస్తాన్‌కు కూడా కాశ్మీర్ విషయమై కొన్ని హక్కులున్నవనే ధోరణిలో ఐక్యరాజ్య సమితిలో ప్రవర్తించడం జరిగింది ఇండియాకు స్వాతంత్ర్యం లభించిన తొలి రోజులలో బ్రిటన్‌పట్ల వున్న సుహృద్భావం ఆతర్వాత కాలంలో క్రమంగా తగ్గిపోవడానికి కాశ్మీర్ వివాదంపై బ్రిటన్ వైఖరే కారణం. సరే, 1965 నాటి ఇండో—పాక్ యుద్ధంలో బ్రిటిష్ ప్రధాని విల్సన్ ఇండియాదే తప్పని ప్రకటన చేయడంతో బ్రిటన్‌పట్ల భారతీయ సుహృద్భావం మరింత క్షీణించింది.

ఈ వైఖరిని విడనాడి, కనీసం తాటస్థ్యాన్ని వహించడానికి బ్రిటన్ నిర్ణయిస్తే మంచిదే రెండు దేశాలు కోరితే తప్ప, తాము ఇండో-పాక్ వివాదాలలో తల దూర్చబోమని స్టూవర్ట్ చెప్పారు. ఇది సముచిత వైఖరే ఈ వివాదాలలో మూడవ పక్షానికి ప్రమేయం లేదని, ఇండియా, పాకిస్తాన్‌లే వాటిని తమలో తాము పరిష్కరించుకోవాలని ఇండియా మొదటి నుంచి భావిస్తున్నది.

ఢిల్లీలో ఇండో-బ్రిటిష్ చర్చలు ముగిశాయి ఒక్కసారి చర్చలతో రెండుదేశాల మధ్య వున్న ఏ విభేదాలైనా సమసిపోగలవని ఆశించలేము అందుచేత ఇండియా, బ్రిటన్‌ల మధ్య సహకారాన్ని పెంపొందించే మార్గాలను అన్వేషించడం ముఖ్యంగా జరగాలి.

"ఉత్తర కురు"

మహాభారతంలో ఉత్తర కురుభూముల ప్రసక్తి వుంది ధర్మరాజు రాజసూయ యాగం చేయడానికి ముందు తన నలుగురు తమ్ముళ్ళను తలొక దిక్కుకు పంపిస్తాడు. అర్జునుడు ఉత్తర దిశగా వెళ్ళి రాజులందరిని జయించుకుంటూ, ఆఖరికి ఉత్తర కురు భూములను చేరుకుంటాడు.

అక్కడివారు "దారుణాకారు లపార బలాఢ్యులు". అయినప్పటికి, అర్జునుడి పరాక్రమానికి వెరచి "అయ్యుత్తర కురుభూముల రాజులెల్ల నర్జునునకతి ప్రీతిచిత్తులయి యమూల్యంబులైన యపరిమిత దివ్య రత్నాభరణంబులు దెచ్చి" యిచ్చారని భారతగాథ.

"అవనివరుల కిని యగోచరంబు" లని కూడా ఉత్తర కురుభూముల ప్రశంస భారతంలో వుంది. వాటిని మొదటగా కనిపెట్టి, జయించిన భారతీయుడు అర్జునుడేనేమో.

ఈ పురాణ కథను ఆధారంగా చేసుకునే కావచ్చు. మొన్న ఢిల్లీలో అంతర్జాతీయ భూగోళశాస్త్ర మహాసభలో పాల్గొన్న శ్రీ శ్యాం నారాయణ్ పాండే ఉత్తర కురుభూములు ఒకప్పుడు భారతీయ రాష్ట్రమేనని చెబుతున్నారు.

ఇంతేకాదు, ప్రస్తుతం చైనీస్ రాష్ట్రమైన సింకియాంగ్‌లో ఒక ప్రాంతమే ఆ ఉత్తర కురుభూములని కూడా శ్రీ పాండే పరిశోధించి కనుక్కున్నారట.

ఏ ఆధారాలపై శ్రీ పాండే ఈ నిర్ధారణకు వచ్చారో తెలియదుగాని, ఇది నిజమే కావచ్చు ఒకప్పుడు భారతీయుల రాజకీయాధిపత్యమేమి, సంస్కృతియేమి చాలా ప్రాంతాలకు విస్తరించింది. కాంబోడియా కాంభోజమేనని ఆ దేశపు పెద్దమనిషే ఒకరు ఒకసారి చెప్పారు. కాందహార్ అంటే గాంధారం టిబెట్ సాక్షాత్తు త్రివిష్టపమే (స్వర్గం). ఇలాగే మహాభారత దేశాన్ని (గ్రేటర్ ఇండియా) ఎంతైనా విస్తరించుకుంటూ పోవచ్చు

ప్రాచీన చరిత్రను కొంత తెలుసుకొనడానికి, మన పూర్వులు ఎంత ఘనులో అని సంతోషించడానికి ఈ పరిశోధన పనికిరావచ్చుగాని, అంతకంటె వేరే ప్రయోజనం ఏమీ లేదు పాండవులు అనాడు జయించిన మహాభారతదేశమంతా మనకు రావాలన్నా రాదుగదా? మొన్నటివరకు మన దేశంలో భాగమైన పాకిస్తానే మనకు కాకుండా పోయింది. ఇక సింకియాంగ్‌లో ఒక ప్రాంతం ఒకప్పుడు మనదే ననుకుంటే ఏం వొరుగుతుంది? అసలే ఆ ప్రాంతంలో రష్యా, చైనాల మధ్య సరిహద్దు తగాదా నడుస్తున్నది కూడాను. మన హిమాలయాలను మనం రక్షించుకోగలిగితే చాలు.

డూబ్‌చెక్ స్థితి: ముందు నుయ్యి, వెనుక గొయ్యి

(నిన్నటి సంచిక తరువాయి)

క్రిందటిసారి చెక్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సమావేశం సందర్భంలో ఉపప్రధాని హుసాక్ రేడియోలో ప్రసంగిస్తూ "జనవరి తరువాత అనుసరిస్తున్న విధానాన్ని మా పార్టీ కొనసాగించగల"దని స్పష్టంచేశారు. అయితే, జనవరి తరువాత అనుసరించిన విధానం' "ఉత్తమమైనది. నిర్మాణాత్మకమైనది' ఏమైనా వున్నదేమో ఆయన చెప్పలేదు. ప్రధాని సెర్నిక్ కూడా ఇలాంటి భావనే ఉపయోగిస్తాడు. ప్రజలను అవమార్గాలను పట్టించడానికి, కొత్త విధానాలను అనుసరిస్తున్నట్టు వారి కళ్ళనీళ్ళు తుడవడానికి వీరు ఇలా అంటున్నారని నా గట్టి నమ్మకం. ఒక ప్రక్క రహస్యంగా వీరు ఈ నూతన విధానాన్ని అవహేళనచేస్తూ, నొప్పిని విధానాలనే అవలంబిస్తున్నారు,

ఉదాహరణకు, సెంట్రల్ కమిటీ వారం రోజుకు సమావేశం కానున్నదనగా "రిపోర్టర్" అనే వార పత్రిక నిషేధింపబడింది, మరొక వారం రోజుల తరవాత పార్టీ పత్రిక "పొలిటికా" యే నిషేధింపబడింది. "రిపోర్టర్" పత్రిక సోవియెట్ యూనియన్‌ను తీవ్రంగా విమర్శిస్తుంది. "పొలిటికా" జనవరి అనంతరపు విధానాన్ని గట్టిగా అమలుపరచాలని చెప్పాలోతుంది 1957లో రష్యాలో విలకుపత్రికలో ప్రచురింపబడిన వ్యంగ్యచిత్రాన్ని పునర్ముద్రించడమే "రిపోర్టర్" చేసిన నేరం. వాషింగ్టన్‌ను సందర్శిస్తున్న ఒక యూరోపియన్ రాజ్యాధిపతికి అక్కడ అన్ని గౌరవాలు లభిస్తాయి—ఒక్కస్వదేశ సార్వభౌమాధికారంతప్ప! ఈ వ్యంగ్యచిత్రం ఇప్పుడు రష్యాకు బాగా వర్తిస్తుంది. చెక్ రచయితల దృష్టిలో జనవరి అనంతరపు విధానాలలోని ముఖ్యవిశేషం పత్రికా స్వాతంత్ర్యం. దేశంలో స్వాతంత్ర్య వాతావరణాన్ని పరిపోషిస్తున్నది పత్రికలు. రేడియో లే, పత్రికలు విప్లవ పరిణామాలను ప్రోత్సహిస్తున్నవన్న సాకుతో పార్టీ ప్రెసీడియం పత్రికలను అణచివేయ జూస్తున్నది. అయితే, ప్రస్తుతానికి ఈ రెండు వార పత్రికలకు తీవ్రమైన నష్టం వాటిల్లలేదు. వీటిని నెం రోజుల వరకు మాత్రమే "సస్పెండ్" చేశారు. తరువాత అవి తిరిగి ప్రచురణను ప్రారంభించవచ్చు. అయితే ప్రెసీడియం అంగీకరించని ధోరణిలో వ్యవహరిస్తే ఇంతకంటె తీవ్రమైన చర్యలు తప్పవన్న హెచ్చరిక ఈ సస్పెన్షన్‌లో వుంది. పత్రికలపై అలాంటి తీవ్రచర్యలు తీసుకొనడానికి డూబ్‌చెక్ అంగీకరించగలరా? అన్నదే ప్రశ్న. అసలు ఈ పత్రికలపై సస్పెన్షన్ చర్యలు తీసుకొనమనికి ఎవరు కారకులు? ప్రభుత్వం ఈ చర్యను ప్రెసీడియం పూర్వానుమతి లేకుండా ఎలా అంగీకరించిందన్న ప్రశ్నకు జవాబులు ఎవ్వరికీ తెలియవు తాము స్వతంత్రంగాను, విప్పారీకంగాను వ్యవహరిస్తున్నామని చెప్పడానికి కాబోలు, తూర్పు జర్మనీలో ప్రచురించబడుతూ చెకోస్లొవాకియాలో ఉచితంగా పంచి పెట్టబడుతున్న "నవీ" అనే పత్రికను కూడా ప్రభుత్వం నిషేధించింది. ఈ పత్రిక కాపీలు రోడ్లపై పడి వుంటాయనగానే, వాటిని చెక్ పౌరులు ముట్టుకోరు.

డూబ్‌చెక్ కర్తవ్యం

ఈ పరిస్థితులలో డూబ్‌చెక్ ఏమిచేయాలి? తనకు అనుకూలంగా వుండే కొత్త సెంట్రల్ కమిటీని ఆయన వేయలేని పరిస్థితిలో వున్నారు. కొత్త కమిటీని పార్టీ కాంగ్రెసు మాత్రమే ఎన్నుకుంటుంది.

'ఆంధ్రజ్యోతి' ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి

తాను పార్టీ కార్యకర్తల్ని పదవిని స్వీకరించినప్పటి నుంచి ఆయన పార్టీ మహాసభను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మహాసభను ఏర్పాటు చేయడానికి ప్రెసీడియం సభ్యులు కొందరినుంచి మాత్రమేకాక రష్యానుంచి కూడా ప్రతిఘటన వచ్చింది. చివరికి సెప్టెంబర్ 9న పార్టీ మహా సభను జరపాలని ప్రెసీడియం నిర్ణయించింది, దావివల్ల రష్యా దండయాత్ర మరింత త్వరితమైనది. పార్టీ కార్యకర్తల్ని పదవిని కోరినవారుగాని, సోవియెట్ యూనియన్‌గాని మహాసభ జరగడానికి సుముఖంగా లేరు. డూబ్‌చెక్‌కు ఇప్పటికీ వున్న పదుకుపదినిబట్టి, అలాంటి పార్టీ మహాసభ జరిగితే డూబ్‌చెక్ ప్రతిపదులే సెంట్రల్ కమిటీకి ఎన్నికకాగలసనడంలో సందేహంలేదు.

అయితే, జరిగింది అదికాదు. రష్యా ఆక్రమణ సమయంలో పార్టీకాంగ్రెసు సమావేశం ఒక ఫ్యాక్టరీలో జరిగింది, ఈ మహా సభ సెంట్రల్ కమిటీకి 80 మంది కొత్త సభ్యులను ఎన్నుకున్నది. కాని వారిని రష్యా గుర్తించలేదు. రష్యన్ ఆక్రమణ సేనలు వున్నందువల్ల, దవాణా సదుపాయాలు లేకపోయినందువల్లను చెకోస్లొవాకియా నుంచి చాలా మంది సభ్యులు రాలేకపోయినందున ఈ ఎన్నికలు చెల్లనేరవని డాక్టర్ హుసాక్ ప్రకటించారు. సెంట్రల్ కమిటీకి కొందరు సభ్యులను కో-ఆప్ట్ చేసుకొనడం జరిగింది, అయితే, ఈ సభ్యుల ప్రతిపత్తి ఏమిటో తెలియడంలేదు. పద్నాల్గవ కాంగ్రెసును సమావేశపరచాలన్న సూచనను కిందటిసమావేశంలో కూడా సెంట్రల్ కమిటీ తిరస్కరించింది. ఈ పరిస్థితులలో డూబ్‌చెక్‌కు మిగిలిన ప్రత్యామ్నాయం రాజీనామా చేయడమే. ఇది రష్యాకు సంతోషం కలిగిస్తుంది. ఎందువల్లనంటే, డూబ్‌చెక్ రాజీనామా చేయడమంటే, గత జనవరిలో తాను కార్యకర్తలు అయిన వప్పుడు ప్రజలకుచేసిన వాగ్దానాలను తాను నెరవేర్చలేకపోయానని ఆయన అంగీకరించడమన్నమాట. అందువల్లనే, రాజీనామా చేయరాదని డూబ్‌చెక్ నిర్ణయించారు.

ఇప్పుడు చెకోస్లొవాకియాలో పరిస్థితి ఎలావున్నదంటే, డూబ్‌చెక్ ముందుకు వెళ్ళనూ లేదు. వెనక్కి రానూ లేదు. ప్రాగ్‌లోని రష్యన్ ప్రతినిధులు చెక్ నాయకులతో విడివిడిగా చర్చలు జరుపుతున్నారు. వీరిలో ఆశాపాతకులైన వారికి వేర్వేరుగా ఆశలు చూపడం ద్వారా వారిని తమ మార్గానికి మళ్ళించాలనిరవ్యక్తుల ప్రయత్నిస్తున్నారు. రెండు పత్రికలను సస్పెండ్ చేయడం రష్యాకు విజయమే.

ఇదంతా చూస్తూ వుంటే, చెకోస్లొవాకియాను క్రమేణ లొంగదీయవచ్చునన్న రష్యా విధానం ఫలిస్తున్నట్టే కనిపిస్తున్నది.

జనవరి అనంతరపు విధానాలు బుట్టదాఖలు అయినట్టు ఇటీవల సెంట్రల్ కమిటీ సమావేశం నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి; పోతే, డూబ్‌చెక్‌కు మిగిలిందల్లా ప్రజల దగ్గరకు తిరిగి వెళ్ళడమే. ఇప్పుడు అయన చేసేది అదే. సెంట్రల్ కమిటీ సమావేశంలో చేయబడిన కన్సర్వేటివ్ ధోరణి ప్రసంగాలవల్ల వేలాది రచయితలు విరదన తెలియజేశారు. సెంట్రల్ కమిటీ తీర్మానాలవల్ల విరసనగా దేశమంతటా కార్మికులు, విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. ఈ పోరాట చరిత్రం ఎలావుంటుందో వేచిచూడాలి.

అభివృద్ధి సంస్థకు నిధుల కేటాయింపు

రిచర్డ్ నిక్సన్‌కు రాబర్ట్ మెక్‌నమారా విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 6— అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు నిధులు భర్తీ చేయడానికి సత్వర చర్యలు గైకొనాలని త్వరలో అధికారంలోకి రానున్న నిక్సన్ ప్రభుత్వానికి, కొత్త కాంగ్రెసుకు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మెక్‌నమారా విన్న విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక, సాంఘిక మండలిలో మెక్‌నమారా ప్రసంగిస్తూ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధులలో లోటును భర్తీ చేయాలని కోరారు.

బడుగు దేశాలకు సహాయం చేయడంలో అభివృద్ధి సంస్థ ద్వారా ప్రపంచ బ్యాంకు నిర్వహిస్తున్న పాత్రను ఆయన వివరించారు.

రిచర్డ్ నిక్సన్‌తో హారిమన్ చర్చలు

న్యూయార్క్, డిసెంబర్ 6— వియత్నాంలో శాంతిస్థాపన విషయమై పారిస్‌లో జరుగుతున్న చర్చల పురోగతిని గురించి అమెరికా హారిమన్ విన్న అమెరికా అధ్యక్షపదవికి ఎన్నికైన రిచర్డ్ నిక్సన్‌కు వివరించారు.

సమావేశానంతరం హారిమన్ పత్రికల వారితో మాట్లాడుతూ, అమెరికా—సోవియెట్ సంబంధాలతోసహా పెక్కు సమస్యలపై తాను రిచర్డ్‌నిక్సన్‌తో సంభాషణలు జరిపామని అన్నారు.

ఆయన పారిస్‌కు ఒక పరిశీలకుని పంపితే తాను సంతోషించగలనని కూడా నిక్సన్‌తో చెప్పినట్టు హారిమన్ తెలియజేశారు.

హైదరాబాద్, డిసెంబర్ 6— భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ మూర్తిరాజు. సమాజ్ గుంటూరు జిల్లా శాఖ కన్వీనర్‌గా మాజీ శాసనసభ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములును నియమించారు

షాపుల సవరణ బిల్లు

గవర్నర్ సూచనకు అసెంబ్లీ ఆమోదం

విద్యాసంస్థల స్వాధీనానికి అవకాశమిచ్చే చట్టాన్ని తెలంగాణాకు విస్తరింపజేసే బిల్లుకు అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 6—

షాపులు, తదితర సంస్థల చట్టం సవరణ బిల్లుకు గవర్నర్ సూచించిన సవరణను నేడు రాష్ట్ర శాసనసభ ఆమోదించింది దాని ప్రకారం సోమవారానికి బదులు ఆదివారం సెలవు దినంగా వుంటుంది.

గవర్నర్ సూచనపై ఈ బిల్లును అసెంబ్లీ పునఃపరిశీలించింది.

తెలంగాణా కౌలుదారు చట్టం సవరణ బిల్లు

తెలంగాణా కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం మూడవ సవరణ బిల్లును ప్రాంతీయ సంఘానికి నివేదించడానికి అసెంబ్లీ నిర్ణయించింది.

ప్రాంతీయ సంఘం సూచించిన విధంగా విద్యా సంస్థల చట్టం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది.

ఈ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ, పటిష్టమైన విద్యా విధానాన్ని అనుసరించడానికి దోహదమిచ్చే సమగ్రమైన బిల్లును త్వరలోనే ప్రభుత్వం ప్రతిపాదించనున్నట్టు మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు.

ఈ కొత్త బిల్లు ప్రకారం నిర్వహణలో అవకతవకలు జరిగిన ప్రయివేట్ స్కూల్స్‌ను స్వాధీనం చేసికొనడానికి ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది. ఈ మేరకు ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న చట్టం తెలంగాణాకు కూడా వర్తిస్తుంది.

శ్రీ రాజగోపాలాచారి జన్మదినోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 6— శ్రీ సి. రాజగోపాలాచారి 91 వ జన్మదినోత్సవాలు ఇక్కడ జూబిలీ హాలులో ఎనిమిదవ రోజే సాయంత్రం జరుగుతాయి. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి. శ్రీయుతులు జి. లచ్చన్న, పి. వి. జి. రాజు ప్రభృతులు ప్రసంగిస్తారు.

"దేశంలో సైన్యానికి ప్రత్యేక ప్రణాళిక సాధ్యం కాదు"

రాజ్యసభలో ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— దేశంలో సైన్యానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలన్న సూచనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న తిరస్కరించారు.

రాజ్యసభలో శ్రీ కృష్ణకాంత్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ సైన్యానికి ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించడం చాలా కష్టమని అన్నారు.

సైన్యం అభివృద్ధిని గురించి సలహా యివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటుచేసినదని ఆమె చెప్పారు.

ఈ కమిటీచేసే సూచనలను ప్రభుత్వం పరిశీలించగలదని ప్రధాని తెలియజేశారు.

రక్షణ అవసరాలలోకాని. రక్షణ పరిశోధనలోకాని ప్రభుత్వం కోత విధించబోదని కూడా ప్రధాని స్పష్టంచేశారు.

కార్మికులు, పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ వ్యక్తిగత విద్వేషాల తారణంగా ప్రభుత్వం విధానానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని శ్రీ అర్జున్ అరోరా, శ్రీ భూపేశ్ గుప్తా, శ్రీ ఎం.పి. భార్గవాలు ఫిర్యాదు చేశారు.

గాంధేయ సిద్ధాంతాలను అమలులో పెట్టడానికి క్రియాశీలమైన సాంఘిక నాయకత్వాన్ని నిర్మించుకొనడం అవసరమని శ్రీ యు. ఎన్. దేబర్ ఉద్బోధించారు.

హిందూ వారసత్వం చట్టం సవరణకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— తండ్రి ఆస్తిలో నుంచి కుమార్తె వాటా పొందకుండా చేయడానికి వీలుగా హిందూ వారసత్వం చట్టాన్ని సవరించాలని లోకసభలో ఒక సభ్యుడు చేసిన సూచనను న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ త్రోసిపుచ్చారు.

శ్రీ యజ్ఞదత్తశర్మ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆ చట్టాన్ని సవరించాలన్న ప్రతిపాదన ఏదీలేదని అన్నారు.

హిందూ వారసత్వం చట్టం అమలువల్ల కలిగిన కష్టనష్టాలను గురించి దర్యాప్తు జరపడానికి ఒక కమిటీని నియమించాలన్న సూచనను కూడా ఆయన త్రోసిపుచ్చారు.

కుమారునికి, కుమార్తెకు సమాన హక్కులు కల్పిస్తూ మొదటిసారిగా చేసిన శాసనం అమలు విషయంలో దేశంలో కొన్ని ప్రాంతాలలో పెక్కు చిక్కులు ఉత్పన్నమై వుండవచ్చునని, అంత మాత్రాన దాన్ని పరిశీలించడానికి కమిటీని నియమించవలసిన అవశ్యకత లేదని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

గుజరాత్‌లో విద్యార్థుల అల్లర్లు

అమ్రేలిలో పోలీస్ స్టేషన్‌పై ప్రదర్శకుల రాళ్ళు

అమ్రేలి (గుజరాత్), డిసెంబర్ 6— హైస్కూల్స్‌లో ఫీజును హెచ్చించినందుకు నిరసన సూచకంగా విద్యార్థులు మొన్న రెండవ రోజున కూడా స్కూల్స్ ఎదుట, ప్రభుత్వ, మునిసిపల్ ఎదుట ప్రదర్శనలు జరిపారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ, ప్రభుత్వ భవనాలపై రాళ్ళురువ్వారు. సైన్ బోర్డులను తగులబెట్టారు.

విద్యార్థులు రాళ్ళు రువ్విన సంఘటనలో కొందరు పోలీసులు గాయపడ్డారు. వీధి లైట్లను విద్యార్థులు తుత్తునియలు చేశారు.

కొందరు విద్యార్థులు పోలీసుస్టేషన్ ఎదుట గుమిగూడి పోలీసుస్టేషన్‌పై రాళ్ళు రువ్వారు. పోలీసులు బయటకువచ్చి విద్యార్థులను చెదరగొట్టారు.

ఎరువుల పంపిణీపై కంట్రోల్ తొలగింపు

సూచనకు శ్రీ జగ్‌జీవన్ రాం తిరస్కృతి

ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గోష్ఠి కార్యక్రమానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 6—

దేశంలోని ఎరువుల పంపిణీపై కంట్రోల్ తీసివేయాలన్న సూచనను కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం నేడు త్రోసిపుచ్చారు,

ఎరువుల మార్కెటింగ్ అన్న అంశంపై ఇండియా ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన మూడు రోజుల గోష్ఠి కార్యక్రమానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ సరవరాకు, గిరాకీకి మధ్య పెద్ద తేడా వున్న ఎరువుల వంటివాటిపై కంట్రోల్స్ వుండడం అత్యవసరమని పేర్కొన్నారు. కంట్రోల్ లేని పక్షంలో రైతులు కొన్ని వర్గాల స్వార్థానికి వినియోగింపబడతారని ఆయన అన్నారు.

అంతకు ముందు ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. డి. మాంగో అధ్యక్షోపన్యాసమిస్తూ పంపిణీని విస్తృతపరచిన పక్షంలో లాభార్జనా దృష్టి తగ్గుతుందని సూచించారు

పంపిణీ కంట్రోల్స్ ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి అంతరాయంగా పరిణమించినవని ఆయన అన్నారు. కేంద్ర విధానాలు స్పష్టంగా వున్నప్పటికి, రాష్ట్రప్రభుత్వాలు ఎరువుల కంట్రోల్ ఉత్తరువులను పరిశ్రమకు కేంద్రప్రభుత్వం కల్పించినస్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

టూసార పరిశీలనకు జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టాలని శ్రీ జగ్‌జీవన్‌రాం ఫర్టిలైజర్ అసోసియేషన్‌ను, ఇతర ఏజన్సీలను కోరారు. టూసార పరిశీలన జరగకుండా రసాయనిక ఎరువులను విచక్షణారహితంగా వాడిన పక్షంలో వ్యవసాయోత్పత్తులకు మేలుకంటె చెడు ఎక్కువగా జరుగుతుందని ఆయన చెప్పారు.

"ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం మాత్రమే చేయకూడదు. అన్నివర్గాలవారు తమ శక్తిసామర్థ్యాలను ఇందుకు వినియోగించాలి" అని ఆయన అన్నారు.

మిశ్రమ ఎరువులను తయారుచేసే పనిని రైతులకు వదలిపెట్టక ఉత్పత్తి దారులే జరపాలని మంత్రి మరొక సూచనచేశారు, టూసార పరిశీలనపై ఆధారపడి ఎరువుల రకాలను తయారుచేయాలని ఆయన అన్నారు.

ఎరువుల ఉత్పత్తి పెంచే విషయంలో జరుగుతున్న జాప్యం గురించి ప్రస్తావించి పరిశ్రమకు అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఆయన చెప్పారు. జాప్యం జరగడానికి విదేశీ సహకారం ఏర్పాట్లు పూర్తి చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులు ఒక కారణమని ఆయన అన్నారు.

దేశంలో జరిగే ఉత్పత్తి గిరాకిని తట్టుకునేట్టుగా వున్న పక్షంలో ఒక్క బస్తా ఎరువులను కూడా ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకోబోదని మంత్రి జగ్‌జీవన్ రాం హామీఇచ్చారు.

ఇంటర్మీడియెట్ సైన్స్ అర్హతలతో వున్న యువకులను తీసుకుని వారికి టూసార పరిశీలనలో శిక్షణ ఇచ్చే ఒక పథకం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎరువుల పరిశ్రమలు, ప్రభుత్వం, ఫెర్టిలైజర్ అసోసియేషన్ కలసి కృషి సాగించాలని ఆయన సంహా ఇచ్చారు.

శ్రీ ఎ. డి. మాంగో తమ అధ్యక్షోపన్యాసంలో ఎరువుల ప్రాజెక్టులకు ఆమోదం తెలపడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని తీవ్రంగా విమర్శించారు. దీనివల్ల పెట్టుబడి పెట్టినవారికి అనేక చిక్కులు ఎదురౌతున్న

బ్రిటన్‌లో దిగుమతుల డిపాజిట్ పథకం

ఇండియా జౌళి వస్తువుల ఎగుమతులకు దెబ్బవాటిల్లగలదని దినేష్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

బ్రిటన్ దిగుమతుల డిపాజిట్ పథకంవల్ల ఆ దేశానికి ఇండియా ఎగుమతులకు ఎట్టి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం శాయశక్తులా యత్నించగలదని వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోకసభలో హామీ నిచ్చారు.

శ్రీ ఎస్ పి. యూ (ఎస్.ఎస్.పి) మరికొంతమంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ బ్రిటిష్ పథకం జౌళివస్తువులతో సహా తయారయిన వస్తువులకు వర్తిస్తుందని, ముడిపదార్థాలకు వర్తించదని మంత్రి చెప్పారు.

ఈ విషయాన్ని బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి మైకేల్ స్టూవర్టుతో చర్చించినట్టు ఆయన తెలియజేశారు.

బ్రిటన్ రూపొందించిన ఈ కొత్త పథకం పట్ల ఇండియా అందోళనను లండన్‌లోని భారత రాయబారి ఆ ప్రభుత్వానికి తెలియజేశారని, మరిన్ని వస్తువులకు మినహాయింపు వచ్చేటట్టు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

తమ చర్చల దృష్ట్యా ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం మరింత పరిశీలించగలదని శ్రీ స్టూవర్టు తనకు హామీ నిచ్చినట్టు శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

వర్తమాన దేశాల వాణిజ్యం మరింత దెబ్బతినకుండా తగు తర్కాలు గైకొనవలసిన ఆవశ్యకత కలదని తాను స్టూవర్టుతో చెప్పిట్టు శ్రీ సింగ్ పేర్కొన్నారు.

హత్యాయత్నం నేరంపై తనకు శిక్ష విధిస్తూ చెప్పిన తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసికున్న తమిళ సినీనటుడు ఎం. ఆర్. రాధకు మద్రాసు హైకోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.

శ్రీ మైఖేల్ స్టూవర్ట్ మద్రాసు ఆగమనం

దక్షిణాది సమస్యల పట్ల బ్రిటన్ విశేషాసక్తి

మద్రాసు, డిసెంబర్ 6— బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ మైఖేల్ స్టూవర్ తన బృందం సమేతంగా ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడికివచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో మద్రాసు విద్యా మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ వి. సి. మార్టిన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీ స్టూవర్టు ఒక సంక్షిప్త ప్రకటన చేస్తూ, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ నాయకులతో తాను ప్రయోజనదాయకమైన, సుహృద్భావపూర్వకమైన చర్చలు జరిపినట్టు తెలియజేశారు.

ఇండియా సమస్యలను మరింతగా అవగాహనచేసికొనే దృష్టితో తాను రాజధాని వెలువలి ప్రాంతాలను సందర్శిస్తున్నట్టు. బ్రిటన్ బహుముఖంగా అనక్తి చూపుతున్న దక్షిణాదిలో పర్యటించడం సంతోషదాయకమని శ్రీ స్టూవర్ట్ అన్నారు.

నాన్ హిందీ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జనవరి 28, 29 తేదీలలో కోయంబత్తూరులో జరుగుతుంది.



ఢిల్లీలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావు షష్టిపూర్తి మహోత్సవం జరిగిన సందర్భంలో ఆయనను అభినందిస్తున్న సభాధ్యక్షులు ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

రాఘవరెడ్డి ఇంటిలో పోలీసుల సోదా

ప్రతిపక్ష సభ్యుల వాయిదా తీర్మానంపై స్పీకరు రూలింగ్ శనివారానికి వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 6—

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎన్. రాఘవరెడ్డి ఇంటిని పోలీసులు సోదా చేసిన విషయంపై ప్రతిపక్ష సభ్యులు ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానానికి అనుమతించడం గురించి స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తన రూలింగ్‌ను రేపటికి వాయిదా వేశారు

రూలింగ్‌ను వాయిదా వేయడానికి ముందు తీర్మానం అనుమతి విషయంలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలను స్పీకరు సావధానంగా విన్నారు.

ఒక పోలీసు అధికారి ఎటువంటి సితులలోను వారంటు లేకుండా సోదా చేయరాదని ప్రతిపక్ష సభ్యులు, శ్రీ యుతులు రాజేశ్వరరావు, జి. శివయ్య (కమ్యూనిస్టుపార్టీ) బి. రత్నసభాపతి (డెమోక్రాటిక్ ఫ్రంట్) ఎ. మాధవరావు (జనసంఘ్) వాదించగా న్యాయవిచారణ అవసరమయిన నేరం జరిగిన సందర్భంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సోదా చేయడం లేదా అరెస్టు చేయడంలో తప్పు లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ కేసులో హత్యానేరంక్రింద గాలింపబడుతున్న కె. లక్ష్మిరెడ్డి శ్రీ రాఘవరెడ్డి ఇంటిలో దాగివున్నాడని నమ్మడానికి తగిన సమాచారంతో వున్న ఒక అధికారి ఆ సందేశం మేరకు సబ్ ఇన్‌స్పెక్టరు సోదా చేశాడని ముఖ్యమంత్రి వివరించారు.

తీర్మానానికి అనుమతించే విషయంపై అరగంటసేపు జరిగిన చర్చలలో ముఖ్యమంత్రికి, మార్క్సిస్టు వర్గం నాయకుడు శ్రీ బి. ఎన్. రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

ముఖ్యమంత్రి చెప్పిన విషయాలలో యథార్థాన్ని గురించి శ్రీ బి. ఎన్. రెడ్డి పెక్కుసార్లు ప్రశ్నించడానికి ప్రయత్నించారు. ఒక సందర్భంలో స్పీకర్ జోక్యం చేసుకొని సభ్యుడు మౌనంగా వుండవలసినదిగా ఆదేశించడం జరిగింది అంతగా ఆవేశపడవలదని, ఆవేశం తనవారంకే భంగం కలిగించగలదని సభ్యునికి సూచించారు.

అనంతరం ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ సోదాచేసిన సందర్భంలో ఎవరు ఎట్టి ఆక్షేపణ చేయలేదని, పోలీసు అధికారి తన అధికారాలను మించి ప్రవర్తించాడని, ఎవరిపై ఆరోపణ చేయలేదని అన్నారు. లక్ష్మిరెడ్డి ఆ ఇంటిలో వున్నట్టు పోలీసులకు నమ్మతమైన సమాచారం అందడాన్ని బట్టి పోలీసు చర్యలోని ఔచిత్యాన్ని విశ్వసించకుండా వుండడానికి తగిన కారణం దొరకడం లేదని ఆయన పేర్కొన్నారు.

అప్పుడు స్పీకరు తన రూలింగ్‌ను రేపటివరకు వాయిదా వేశారు.

తెలియదు.

పార్టీలోని అభిప్రాయభేదాల గురించి శ్రీ బి.ఎన్. రెడ్డి వివరిస్తూ వుండగా" మీకు మీరే బయటపడుతున్నారు. పార్టీ లోని అందరిని బయట పెడుతున్నారు. మీరు వూరుకోవడం మంచిది." అనిస్పీకర్ అన్నారు.

ముఖ్యమంత్రి : నేను అసలు మార్క్సిస్టు బురదలోకి రాను.

బి. ఎన్. రెడ్డి : పోలీసులు బురదలోకి వచ్చారా?

ముఖ్యమంత్రి : ఏ బురదలోకి రాను. ఇటీవల చీలిపోయేవరకు లక్ష్మి రెడ్డి శ్రీ రాఘవరెడ్డి ఇరువురుకూడా మార్క్సిస్టు పార్టీలో వుండేవారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ సందర్భంలో మరల శ్రీ బి. ఎన్. రెడ్డి మాట్లాడడానికి ప్రయత్నించగా కాంగ్రెసుపార్టీలోని కొందరు సభ్యులు ఆయన మాట్లాడకుండా కేకలు వేశారు.

స్పీకర్ జోక్యం చేసుకుని మరీతంతగా ఆవేశపడవలదని, ఆవేశం తనవారంకే భంగం కలిగించగలదని సభ్యునికి సూచించారు.

అనంతరం ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ సోదాచేసిన సందర్భంలో ఎవరు ఎట్టి ఆక్షేపణ చేయలేదని, పోలీసు అధికారి తన అధికారాలను మించి ప్రవర్తించాడని, ఎవరిపై ఆరోపణ చేయలేదని అన్నారు. లక్ష్మిరెడ్డి ఆ ఇంటిలో వున్నట్టు పోలీసులకు నమ్మతమైన సమాచారం అందడాన్ని బట్టి పోలీసు చర్యలోని ఔచిత్యాన్ని విశ్వసించకుండా వుండడానికి తగిన కారణం దొరకడం లేదని ఆయన పేర్కొన్నారు.

అప్పుడు స్పీకరు తన రూలింగ్‌ను రేపటివరకు వాయిదా వేశారు.

కర్నూలులో సూపర్ బజార్ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, డిసెంబర్ 6—

నూతనంగా హైదరాబాద్, వరంగల్లు, గుంటూరు, విజయవాడ, రాజమండ్రిలలో సూపర్‌బజార్లు త్వరలో స్థాపించడం జరుగుతుందని, అయితే, చాలినంత భవనాలు లేనందువలన పని త్వరగా జరగడంలేదని రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇక్కడ సూపర్‌బజారుకు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

సమర్థతగల సిబ్బంది లేనందువలన, కొనుగోలు విధానాలలో అవకతవకలు, అక్కౌంట్స్ సక్రమంగా లేకపోవడమే వినియోగదారుల సంఘాలు, సూపర్ బజార్లలో దోషాలు వుండడానికి కారణమని శ్రీ రామిరెడ్డి అన్నారు.

మేనేజింగ్ డైరెక్టరుకు, మేనేజింగ్ కమిటీకి గల బాధ్యతలు ఏమో స్పష్టీకరించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

పట్టణం నడిబొడ్డున ఈ సూపర్ బజార్ వున్నది. దీనికి శ్రీ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్రసహకార మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు.

కర్నూలు సూపర్ బజార్ చైర్మన్ శ్రీ ఎస్. ఆర్. రామిరెడ్డి సభికులను ఆహ్వానిస్తూ ఈ సూపర్‌బజార్‌కు ఇంతవరకు మంజూరు చేయబడిన రెండున్నర లక్షల రూపాయలు కాకుండా అయిదు లక్షల గ్రాంటు కావాలని అన్నారు.

సిబ్బందిపై వ్యయాన్ని నెలకు అయిదు వేల నుంచి 15 వేలకు పెంచాలని కూడా ఆయన కోరారు.

తొలుత సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వస్తువినియోగదారులకు చవుకధరలపై సూపర్ బజార్లు దివ్యం అమ్ముతాయని చెప్పడిచేశారు

నాణ్యమైన దివ్యం రాష్ట్రంలోని 120 సహకార మిల్లులు సూపర్ బజార్లకు సప్లయి చేస్తాయని శ్రీ విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు.

సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు సప్లయి చేయడంలో ఈ సూపర్ బజార్లు, వినియోగదారుల సహకార సంఘాలు వస్తువినియోగోద్యమంలో ఒక భాగమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఉత్తమమైన సహకార సంస్థ మెహబూబ్‌నగరం ఉద్యోగుల సహకార సంస్థ అని, హైదరాబాద్, సికిందరాబాద్, విశాఖపట్టణంలోని సూపర్ బజార్లు దేశంలోనే మంచిపేరు తెచ్చుకొన్నాయని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

చాలా అసంతృప్తికరంగా పనిచేస్తున్న సహకార సంస్థలలో హైదరాబాద్ ఉద్యోగుల సంఘం చాలా అసంతృప్తిగావుందని మంత్రి చెప్పారు.

మేనేజ్‌మెంట్ ఏమీ బాగుండని సహకార సంస్థలపై తగిన చర్య తీసుకొనడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయ ప్రయోజనాలు తీర్చడంలో ముంలకనూరు గ్రామీణ బ్యాంకి ఉత్తమమైనదని ఆ బ్యాంకి క్రింద పది గ్రామాలే వున్నా సంవత్సరానికి టర్నోవర్ కోటి రూపాయలు అని మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు.

అనంతరం రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలను వ్యక్తులు తమ వ్యక్తిగత బాధ్యతకు ఉపయోగించుకొనరాదని అన్నారు.

సూపర్‌బజార్లు అవసరమైన వస్తువులను తగినంతగా నిల్వ చేసుకొని వినియోగదారులకు సప్లయి చేయగల స్థితిలో వుండాలని శ్రీ సుబ్బారెడ్డి సలహా ఇచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలోని అధికారులు తెలుగులోనే మాట్లాడడం అలవాటు చేసుకొనాలని అప్పుడే వారిని ప్రజలు అభిమానిస్తారని అన్నారు.

ప్రజలకు ఇతోధికంగా సేవచేయడానికి తెలుగుభాషేతరులైన అధికారులు కూడా తెలుగు మాట్లాడడం నేర్చుకొనాలని శ్రీ సుబ్బారెడ్డి సలహాఇచ్చారు.

కర్నూలు సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సుబ్రహ్మణ్యరెడ్డి వందన సమర్పణ గావించారు.

బ్యాంకులపై ప్రభుత్వం అజ్మాయిషీ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— బ్యాంకులపై సామాజిక అజమాయిషీ బిల్లును నేడు పార్లమెంటు ఆమోదించింది.

ఈ బిల్లును 6 గడ లోకసభ ఆమోదించగా రాజ్యసభ నేడు ఆమోదించింది.

బ్యాంకుల ఆవరణలో సిబ్బంది ప్రదర్శనలు జరపడంపై ఆంక్షలువిధించే వివాదాస్పదమైన 38 (ఎ) (బి) నిబంధనలపై ప్రతిపక్షంప్రతిపాదించిన సవరణలు 64-20 ఓట్లతో వీగిపోయాయి.

శ్రీ మురార్జీదేశాయ్ ప్రసంగం

ప్రతిపక్షం సభ్యులు ప్రస్తావించిన అంశాలకు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ జవాబు చెబుతూ, కార్మికుల హక్కులకు భంగకరమైనది ఈ నిబంధనలో ఏమివున్నది తనకు అవగాహన కావడం లేదని అన్నారు. కార్మికులు ప్రస్తుతం పొందిన హక్కులకోసం కాంగ్రెసు పోరాటంజరిపిందని. ఆ హక్కులను ఈ బిల్లు అపహరించడం లేదనికూడా ఆయన అన్నారు.

కార్మికులకు తాము చేసిన ఆ సేవ కమ్యూనిస్టులు లేక సోషలిస్టులు చేసినట్టు చెప్పుకొనకూడదని అన్నారు.

కోర్టులో నేరస్తుడుగా నిర్ణయించిన తరువాత మాత్రమే బ్యాంకి మేనేజిమెంటు కార్మికుని శిక్షించగలదని, విధానాన్ని తన మంత్రిత్వశాఖ నిర్ణయించగలదని అన్నారు. కార్మికులకు ఇంతకంటె పెద్ద రక్షణ ఏమి అవసరం? అని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రశ్నించారు.

ప్రజాభిప్రాయాన్ని శ్రీ దేశాయ్ ఉల్లంఘించారనే ఆరోపణను ప్రస్తావించి, ప్రజావాణికి ప్రతిపక్షం మాత్రమే ప్రతినిధి అని చెప్పుకొనకూడదని, అదేవిధంగా కాంగ్రెసు కూడా అట్టిఅర్హతలేదని, అయితే కాంగ్రెసు హెచ్చు సంఖ్యాబలం అభిప్రాయాలను ప్రతిబింబిస్తుందని శ్రీమురార్జీ దేశాయ్ అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా : ఓటర్లలో నూటికి 40 వంతులు మాత్రమే.

శ్రీ దేశాయ్ : నూటికి ఇన్ని వంతులు అనే వాదన అవాస్తవమైనది. శ్రీ గుప్తకు ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదు. అంతేకాక ప్రజాస్వామ్య వ్యవస్థ ఆయనకు అర్థం కాదు.

బ్యాంకులు దేశ ఆర్థిక వ్యవస్థలో అతి సున్నితమైన సంస్థలని, వాటిపైన ఆర్థిక వ్యవస్థ ఆధారపడివున్నదని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

బ్యాంకులు సక్రమంగా పనిచేయడం కొందరికి ఇష్టంలేకపోవడవని వారికి అరాజకం అవసరమని, దానిద్వారా దేశాన్ని హస్తగతం చేసుకోవాలని అభిమతమని అయితే అట్టి అవకాశం ఇవ్వడం జరగదని అన్నారు.

"జోర్డాన్ నుంచి సేనలను ఉపసంహరించబోము"

ఇరాక్ ప్రెసిడెంట్ అహ్మద్ హసన్ స్పష్టీకరణ

యుద్ధ విరమణను పూర్తిగా పాటించవలసిందిగా ఇజ్రాయెల్, జోర్డాన్‌లకు ఉథాంట్ విజ్ఞప్తి

బీరూట్, డిసెంబర్ 6—

జోర్డాన్‌లో ప్రస్తుతం వున్న తమ సేనలను ఉపసంహరించుకొనబోమని ఇరాక్ ప్రెసిడెంట్ అహమ్మద్ హసన్ బాకర్ నిన్న స్పష్టం చేశారు.

పశ్చిమ ఆసియాలో యుద్ధ విరమణను పాటించవలసిందిగా ఇజ్రాయెల్, జోర్డాన్‌లకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి చేశారు.

మొన్న ఇజ్రాయెల్ విమానాల దాడులలో మరణించిన పైవిలుల అంత్యక్రియల సందర్భం ప్రసంగిస్తూ ఇరాక్ తూర్పు సరిహద్దులో పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నదని, అమెరికా సామ్రాజ్యవాదులు ఆధ్యక్షత వహించడంగదళంవారు అక్కడ ఎనిచేస్తున్నారని ఇరాక్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

తూర్పు సరిహద్దులో ఇరాక్‌పై వత్తిడి తీసుకొని వచ్చి జోర్డాన్ నుంచి సేనలను ఉపసంహరించునేటట్టు చేయడమే వారి లక్ష్యమని, అయితే అట్టి పెనరింపులు ఇరాక్ తంబాగ్గబోదని ఆయన హెచ్చరించారు.

ఇజ్రాయెల్ దాడికి నిరసనగా ప్రదర్శన

జోర్డాన్‌లోని ఇరాక్ సేనలపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా బాగ్దాద్‌వీధులలో నిన్న పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు. ఇరాక్ బాత్ పార్టీ ఈ ప్రదర్శనలను ఏర్పాటుచేసింది.

ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 6— పశ్చిమ ఆసియాలో యుద్ధ విరమణను పూర్తిగా అమలుజరపాలని సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ నిన్న ఇజ్రాయెల్, జోర్డాన్‌లకు విజ్ఞప్తిచేశారు.

ఉత్తర జోర్డాన్‌లో యుద్ధవిరమణ క్రేజీ అవలు ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడులను పురస్కరించుకొని ఆయన పైవిజ్ఞప్తి చేశారు.

ఉథాంట్ నిన్న ఇజ్రాయెల్, జోర్డాన్ ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశాలు జరిపారు.

అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, డిసెంబర్ 6— పశ్చిమ ఆసియాలో యుద్ధవిరమణ ఉల్లంఘనలు అక్కడ ఉద్రిక్తత పెరగడానికి, సమితి శాంతి కృషికి అంతరాయం కలిగించడానికి మాత్రమే తోడ్పడగలవని అమెరికా నిన్న ఇజ్రాయెల్, జోర్డాన్‌లను హెచ్చరించింది.

అమెరికా రక్షణ శాఖ లేఖలను అమెరికాలోని జోర్డాన్, ఇజ్రాయెల్ రాయబారులకు అందచేసింది.

యుద్ధ విరమణను పూర్తిగా పాటించవలసిగా ఆ రెండు దేశాల రాయబారులను అమెరికా అధికారులు కోరినట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి మెక్లోస్కీ చెప్పారు.

మహమ్మద్ రియాద్‌తో జారింగ్ చర్చలు

కయిరో, డిసెంబర్ 6— పశ్చిమ ఆసియాలో సమితి శాంతిదూత గున్నర్ జారింగ్ నిన్న ఇక్కడ అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహమ్మద్‌రియాద్‌తో పశ్చిమ ఆసియాలో పరిస్థితిని గురించి చర్చించారు.

ఆ చర్చల అనంతరం రియాద్ పత్రికలవారితో మాట్లాడుతూ పరిస్థితిలో ఎట్టి మార్పు లేదని అన్నారు.

రియాద్‌తో చర్చలు జరిపిన తర్వాత జారింగ్ సైప్రస్ తిరిగి వెళ్ళారు.

గత నవంబర్‌లో భద్రతా సంఘంచేసిన తీర్మానాల అమలుకు తాను రూపొందించిన ప్రతిపాదనలను ఆయన రియాద్‌కు వివరించారు.

మన జవానులను జ్ఞప్తిఖంచుకొనండి.

సైనికుల కోసం మనం చేసిన ప్రతిజ్ఞను గుర్తుంచుకొనండి.

1968 డిసెంబరు 7వ తేదీని మరువకండి పతాక దినోత్సవ నిధికి

ఉదారంగా విరాళం ఇవ్వండి.

ఈ నిధి— మాజీసైనికులూ, సాయుధదళాలలో పనిచేస్తున్న జవానుల సంక్షేమార్థం వినియోగించబడుతుంది. మీ విరాళాన్ని దిగువ చిరునామాకు పంప ప్రార్థన—

కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనికులు, నావికులు, వైమానికుల మండలి,
పాత ఎం. ఎల్. ఎ. క్వార్టర్ల రోడ్డు, హైదరాబాద్-1.

బ్రిటిష్ ఇండస్ట్రీ ఓవర్సీస్ సమాఖ్య

1969 వ సంవత్సర విద్యార్థి వేతనములు

ఇంజనీరింగు అన్ని శాఖలలోను ప్రాక్టికల్ ట్రయినింగ్ పొందదానికై లండన్‌లోని బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్యవారిచ్చే 6 విద్యార్థి వేతనములను పరిగ్రహించే నిమిత్తం భారత జాతీయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడమైనది.

విలువ మరియు కాలపరిమితి: స్కాలర్‌షిప్పులు నాలుగునుండి పన్నెండు నెలల కాలపరిమితి కలిగి, సంవత్సరానికి 800 పౌండ్లు విలువకలిగి వుండును. వాటిపై ఇన్‌కమ్‌టాక్స్ వుండదు. ప్రయాణపు ఖర్చులను స్కాలర్లు తమకుతామే లేక వారి పై అధికారులు భరించవలెను.

కనీస అర్హతలు : (1) ఇంజనీరింగులో II క్లాసు డిగ్రీ లేక దానికి సమమగు డిప్లొమా. 2. డిగ్రీ పొందిన పిదప 5 సంవత్సరముల పారిశ్రామిక లేక అభ్యాస పూరితమైన అనుభవము. పై అధికారులచే ప్రతిపాదింపబడిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు. దరఖాస్తులు స్వీకరించబడుటకు

చివరి తేదీ : 15—1—1969. దరఖాస్తు ఫారములకై చేయబడే అభ్యర్థన ఈ మంత్రిత్వ శాఖకు ది 6-1-1969 లోగా చేరవలెను.

విస్తృత దరఖాస్తు ఫారముల కొరకు మరియు తదితర వివరములకై, స్వంత చిరునామాగల, స్టాంపులేని కవరు (25 సెం. మీ.×10 సెం. మీ)పై "Application form for Confederation of British Industry Overseas Scholarships 1969" అనివ్రాసి క్రింది అడ్రసుకు అభ్యర్థన పంపవలెను.

విద్యా మంత్రిత్వ శాఖ
ఇ. ఎస్. 4 సెక్షన్, పోస్టు బాక్స్ 445, న్యూఢిల్లీ—1

davp 68/432

మంగళగిరి గ్రామ పంచాయతీ (గుంటూరు జిల్లా)

టెండరు నోటీసు

మంగళగిరి గ్రామ పంచాయతీ శాలకు ఈ దిగువ పనులు చేయుటకును, వస్తువుల సప్లయికి పంచాయతీ రిజిష్టరు కంట్రాక్టర్లు వద్ద నుండి ఈ దిగువ నంతకము చేయబడిన వారిచే ది॥ 18-12-68 నేడు సాయంత్రము 3 గంటలకు సీలు టెండరు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున పనికు టెండరు తెరువబడును. యిందులో నమోదుచేయబడిన టెండర్లకు చూపబడిన ధరావత్తులు చెల్లించని టెండర్లు నిరాకరింపబడును. టెండరు వరతులు వగైరా ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

వివరములు	ఎస్టిమేటు మొత్తం	టెండరు ధరావత్తు
1. రోడ్డు పనులు—12	రు. 20,600-00	రు. 1030-00
2. 1968-69 సంవత్సరమునకు సిబ్బందికి డ్రెస్ (యూనిఫారము) తయారుచేసి సప్లయిచేయుట.	— —	100-00
3. కుందమౌళి పార్కునకు యినప గేటు 2 సప్లయి చేయుట. సైజు (9'-00" × 6'-00" మరియు 6'-00" × 5'-6")		50-00

మంగళగిరి,
4-12-68.

యి. రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

గన్నవరం తాలూకా తాయిపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ప్రాకారంలో రు. 63,00/—లకు యోగశాల యెస్టిమేటు ప్రకారం తయారుచేయించి అమ్ముటకు టెండర్లు కోరబడినవి. టెండర్లు 16—1—69 లోపుగా రిజిష్టరు పోస్టులో ట్రస్టీగార్కి చేరవలెను. 16—1—69న టెండరుతెరచి భాయం చేయబడును. డిపాజిట్టు 500/—లు. వివరములు వుయ్యూరులో ట్రస్టీగారివద్ద తెలుసుకోగలరు.

యడవల్లి శ్రీరామమూర్తి,
ట్రస్టీ.
4-12-68



ప్రత్యేకమైన, మేలు రకపు వినిల్ మజ్‌బూట్ జోళ్లను బీటలు పడకుండా, చిరిగిపోకుండా ఉంచుతుంది. ఇంకా, జోళ్లు నున్నగా మెత్తగా చాల కాలము మన్నేలా చేస్తుంది కూడా.



MAZBOOT

బ్లో ప్లాస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-78

చాలకాలము మన్నికకు □ హెచ్చు సౌకర్యము □ అంతర్జాతీయ డిజైను □ ముచ్చటగొలిపే ఫినిష్ □ ఎల్లప్పుడూ వాడగలిగేది □ వాస్-ఎస్-25

"ఎల్. ఐ. సి. ఆటోమేషన్ దేశానికి హానికరం"

కౌన్సిల్‌లో అనధికార తీర్మానంపై చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 6—

బీమా సంస్థలోను, ఇతర ప్రభుత్వ సంస్థలలోను ఆటోమేషన్ పద్ధతిని ప్రవేశపెట్టవలదని ఇండియా ప్రభుత్వాన్ని కోరాలన్న అనధికారతీర్మానంపై నేడు కౌన్సిల్‌లో చర్చజరిగింది.

సభ్యుల అభిప్రాయాలను కేంద్రం దృష్టికి తీసికొని రాగలమని ప్రభుత్వం ఇచ్చిన హామీపై తీర్మానాన్ని ప్రతిపాదకులు ఉపసంహరించుకున్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ వి. రామారావు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఆటోమేషన్ ప్రవేశపెట్టడంలో విరుద్యోగ పరిస్థితి తీవ్రతరమవుతుందని దాన్ని వ్యతిరేకించారు. ప్రభుత్వం రిటెంచిమెంట్ జరగకుండాలని ఆయన వ్యక్తపరచారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎస్. డి. ఎం. ప్రభాదరావు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. వి. రాఘవాచారి, జనసంఘం సభ్యుడు శ్రీ జగన్నాథ యజ్ఞనారాయణ తీర్మానాన్ని బలపరచారు.

శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో దేశం పురోభివృద్ధి చెందాలన్న ఇటి చర్య అవసరమన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాండవనం తీర్మానం లక్ష్యంతో ఏకీభవిస్తూ తగు సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా వున్నందున దాన్ని ఉపసంహరించుకొనాలని కోరారు.

వాణిజ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను కేంద్రం దృష్టికి తీసుకొనిరాగలమని వాగ్దానం చేశారు. దానితో తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

తర్వాత, రాష్ట్రంలో నిరుద్యోగులుగా వున్న వేలాదిమంది పట్టభద్రులకు, డాక్టర్లకు, ఇంజనీర్లకు, ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికితక్షణ చర్యలు తీసుకొనాలని ప్రభుత్వానికి సిఫారసు చేసే అనధికార తీర్మానంపై అసంపూర్తిగా చర్చ జరిగింది.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయన రాష్ట్రంలో విరుద్యోగ పరిస్థితి తీవ్రరూపం దాల్చిందన్నారు. ప్రభుత్వం రిటెంచిమెంట్ విధానాన్ని ఆయన వ్యతిరేకించారు.

విద్యతోపాటు ఉద్యోగం కూడా చూపెట్టే బాధ్యత ప్రభుత్వానిదేనని శ్రీ వి. వి. రాఘవాచారి అన్నారు.

డిగ్రీతోపాటు ఉద్యోగం లభించే విద్యా విధానాన్ని అమలు పరచాలని ఆయన కోరారు. శ్రీ మన్నవ గిరిధరరావు ప్రసంగిస్తుండగా సభ రేపటికి వాయిదా పడింది.



కొచ్చిన్‌లోని యూదు ప్రార్థనాలయం చతుర్థ శత వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 15వతేదీన విడుదల కానున్న స్టాంపు

ఉత్తరప్రదేశ్‌లో ఉపాధ్యాయుల సమ్మె

లక్నో, డిసెంబర్ 5— డిసెంబర్ 10 వ తేదీలోపల పనిలోనికి హాజరుకాపోతే, సస్పెన్సు బ్రేక్ అవుతుందని, క్రమశిక్షణా చర్యకుగురిఅవుతారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమ్మెలో పాల్గొంటున్న ఉపాధ్యాయులను గత రాత్రి హెచ్చరించింది.

ఎం. పి. ల హక్కులు

పార్లమెంటు వెలుపల ప్రశ్నించే సమస్య లేదని కమిటీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

పార్లమెంటులో చెప్పిన విషయంపై పార్లమెంటు సభ్యుణ్ణి, ఏ కోర్టులో గాని లేక పార్లమెంటు బయట ఏ ప్రాంతంలో గాని ప్రశ్నించకూడదని రాజ్యసభ హక్కుల కమిటీ తెలియజేసింది.

ఆ కమిటీ నేడు సభవారికి సమర్పించిన ఎన్నవ నివేదికలో ఈ విషయం తెలియజేశారు. సభ్యుని ప్రశ్నించే అవకాశం కనుక ఇచ్చినట్లయితే, సభ్యుడు తన విధులను నిర్వర్తించకుండా నిరోధించేందుకు తోడ్పడుతుందని కమిటీ అభిప్రాయపడింది.

అంతేకాకుండా, రాజ్యాంగంలోని 105వ నిబంధన క్రింద హామీ ఇచ్చిన వాక్ స్వాతంత్ర్యంలో జోక్యం కలిగించుకోవడం అవుతుందని కూడా కమిటీ అభిప్రాయపడింది.

తాను సభలో చెప్పిన విషయానికి సంబంధించి దర్యాప్తుచేసే సందర్భంలో పోలీసు అధికారి తన ఇంటికి ఇటీవల వచ్చారని శ్రీ టూషిష్ గుప్తా చేసిన ఫిర్యాదుపై కమిటీ తీర్పు ఇచ్చింది. ఈ కమిటీకి రాజ్యసభ ఉపాధ్యక్షులు వయిలెట్ ఆల్వా నాయకులు,

భీమవరం వద్ద బాలుని 'సజీవదహనం'

శాసనమండలిలో శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం వద్ద రైల్వే పోలీసులు జులై 29 వ తేదీన బాలుణ్ణి సజీవదహనం చేశారన్న ఆరోపణను రాష్ట్ర రెవిన్యూ, సివిల్ సప్లయిస్ శాఖల మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు రాష్ట్ర శాసనమండలిలో ఖండించారు. పోలీసు స్వాధీనంలో ఉండగా ఆ బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడని మంత్రి చెప్పారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎస్. రామకృష్ణయ్య తెచ్చిన సావధాన తీర్మానంపై మంత్రి ప్రకటనచేస్తూ, ముఖ్యమంత్రి తరఫున ఆయన ఆ సంఘటన ఏ విధంగా జరిగిందీ తెలియజేశారు.

కె. నరసింహమూర్తి అనే ఆ బాలుడు దొంగ. జులై 29 వ తేదీన భీమవరంవద్ద రైల్వే యార్డులో ముప్పయి కిలోల బొగ్గు దొంగతనంగా ఎత్తుకుపోతూవుండగా రైల్వే రక్షక్ అతనిని పట్టుకున్నాడు. సమీపాన రాజమండ్రిలోని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికిగాను అతనిని పోలీసు కార్యాలయంలో ఆట్టిపెట్టారు. ఆ నిందితుడు శరీరంపై కిరసనాయిల్ పోసుకొని నిప్పు పెట్టుకున్నాడు. బాధతో అరుస్తూవుండగా విని కొంతమంది గ్యాంగ్ మెలీలు పరుగెత్తుకొచ్చి, తలుపులు బద్దలుకొట్టి అతనిని ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. ఆ బాలుడు తరువాత ఆ గాయాల మూలంగా చనిపోయాడు.

మంత్రి ఇంకా ఇలా చెప్పారు: "ఆ బాలుడు తన మరణ వాఙ్మూలంలో, మూడు రోజులుగా ఆహారం, నీరు లేకపోవడంమూలంగా తెగించి ఆత్మహత్య చేసుకొనడానికి ప్రయత్నించానని చెప్పాడు.

అంతకుముందు తన తీర్మానంపై శ్రీ రామకృష్ణయ్య మాట్లాడుతూ, ఆబాలుణ్ణి జులై 27 వ తేదీన రైల్వే యార్డులోగుండా పోతూవుండగా రైల్వే రక్షణ శాఖవారు అరెస్టు చేశారని, ప్రక్కనున్న ఎలక్ట్రిక్ స్తంభానికి కట్టివేసి స్పృహతప్పి పడిపోయేవరకు ఇనుప చువ్వలతో కొట్టారని, ఆ తరువాత నీరు, ఆహారం ఇవ్వకుండా గదిలో పెట్టారని చెప్పారు.

ఆ బాలునికి ప్రమాద పరిస్థితి ఏర్పడగానే పోలీసులు తమ నేరం కప్పిపెట్టుకోడానికి, అతనిపై కిరోసిన్‌పోసి, నిప్పు పెట్టారని ఆయన ఆరోపించారు.

ఆ తరువాత అతనిని ముసుగువేసి లిఫ్టులో ఆస్పత్రికి తీసుకువెళ్ళారని చెప్పారు. ఆ బాలుని స్వగ్రామస్థులతో లోగడ వున్న శత్రుత్వంతో పోలీసులు ఈ పాశవిక చర్యకు పూనుకొన్నారని కూడా ఆయన చెప్పారు. ఆ బాలుడు హరిజన కుటుంబానికి చెందినవాడని ఆ తరువాత శ్రీ రామకృష్ణయ్య పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇంగ్లీషు వారపత్రిక సంపాదకునిపై సభా హక్కుల తీర్మానం

శాసనమండలిలో ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— ఒక ఇంగ్లీషు వార పత్రిక సంపాదకునిపై ఒక సభ్యుడు తెచ్చిన హక్కుల తీర్మానానికి శాసనమండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి నేడు అనుమతించారు. దానిని అనుమతించే విషయంలో తన అంతిమ నిర్ణయాన్ని శనివారం నాడు తెలియజేయగలనని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కె. కోదేశ్వరరావు తెచ్చిన హక్కుల తీర్మానానికి కారణమైన అంశం గల నవంబర్ 23 వ తేదీ "అరసైజర్" ఇంగ్లీషు వారపత్రిక భాగాన్ని శ్రీ కోదేశ్వరరావు అధ్యంతరాన్ని కలిపి సభ్యులకు పంచిపెట్టగలమని ఆయన వివరించారు.

వారపత్రికలో ప్రచురింపబడిన "ఆంధ్ర శాసన సభ్యుల బ్రహ్మాండమయిన బుద్ధి మాంద్యము, నిద్ర మత్తు" అన్న అంశానికి తీవ్ర అధ్యంతరం చెబుతూ శ్రీ కె. కోదేశ్వరరావు హక్కుల తీర్మానం ప్రవేశపెట్టారు.

పాపర్ ఫెరర్‌కు రాష్ట్రంలో అనుమతించే విషయంలో ఈ హాటలు పత్రికలో ప్రచురింపబడినట్లు ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని గురించి వున్న కొన్ని అంశాలను కూడా సభలో చదివి శ్రీ కోదేశ్వరరావు "దాన్ని గురించి నేను మాట్లాడడంలేదు. శాసన సభ్యుల గురించి ఉపయోగించబడిన కొన్ని పదాలపై నేను అధ్యంతరం చెబుతున్నాను" అని అన్నారు.

ముఖ్యమంత్రి, శాసనసభ్యుల ప్రవర్తనకు విరుద్ధంగా చేసిన ప్రకటనలో వ్యాసకర్త యితో తన కథనానికి ఆధారమైన అంశాలు ఏమీ చెప్పలేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కైస్తవుల పట్ల సాను భూతి పూర్వకంగా వుండకుండా చేయాలన్న దురుద్దేశంతో ఆ వ్యాసం ప్రచురింపబడినట్లు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జోసెఫ్ ఆరోపించారు.

సభ్యుల వాదాలను శనివారం నాడు వినే అంశంపరిశీలనం చేయగలనని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి చెప్పారు.

జనరల్ ఇన్సూరెన్స్‌పై ప్రభుత్వం అజ్మాయిషీ

బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— జనరల్ ఇన్సూరెన్సు వ్యాపారంపై ప్రభుత్వ అజ్మాయిషీకి ఉద్దేశించిన బిల్లును లోకసభ నేడు ఆమోదించింది.

ఇది చాలా క్లిష్టమైన వ్యాపారమని, దానిలో వచ్చే లాభాలు చాలా తక్కువని, అందువల్ల దాన్ని ప్రభుత్వం తీసుకొన్నలదు వల్ల ఎక్కువ ప్రయోజనం వుండదని అంతకుముందు ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ అన్నారు.

బిల్లును సర్క్యులేషన్‌కు పంపాలని కోరుతూ వచ్చిన తీర్మానాలన్నింటిని సభవారు త్రోసివుచ్చారు. బిల్లులోని రెండు నుంచి అయిదు క్లాజుల వరకు ఆమోదించారు.

ఈ బిల్లును ఈవరకే పార్లమెంటు జాయింట్ కమిటీ పరిశీలించింది.

రాష్ట్రపతిచే వెయ్యి రూపాయల విరాళం

హైదరాబాద్‌లోని పొన్నమ్మ భానుపిళ్ళే పునరావాస గృహానికి

హైదరాబాద్, డిసెంబర్ 6— నిన్న గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ ఇక్కడ పొన్నమ్మభానుపిళ్ళే పునరావాస గృహాన్ని ప్రారంభించారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వయంగా వెయ్యిరూపాయలు విరాళం పంపారు.

కేంద్రమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా కూడా అయిదు వందల రూపాయల చెక్కుగా విరాళం పంపారు.

ఈ పునరావాస గృహానికి పూర్వ రాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి పొన్నమ్మ భానుపిళ్ళే పేరుపెట్టారు. దీనిని రాష్ట్ర రెడ్‌క్రాస్ శాఖ ఏర్పరచింది.

ఈ గృహానికి ఏడు లక్షల రూపాయల నిధి ఏర్పాటు అయింది. ఇందులో అప్పుడే 70 మంది నిరుపేద బాలురు వున్నారు.

నగరంలోని హరిజన హాస్టళ్ళ దుస్థితి

అసెంబ్లీలో శ్రీ సి. వి. కె. రావు ఫిర్యాదు

హైదరాబాద్, డిసెంబర్ 6— నగరంలోని హరిజన హాస్టళ్ళలో వుంటున్నవారు బానిసల కంటె కష్టమైన జీవితం గడుపుతున్నారని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నేడు అసెంబ్లీలో ఫిర్యాదు చేశారు. ఈ పరిస్థితి నివారించడానికి ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

ఈ విషయాన్ని తగిన విధంగా ప్రవేశపెట్టాలని స్పీకర్ సూచించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య కూడా ఇటువంటి ఫిర్యాదు చేశారు.

కమ్యూనిస్టు ఉగ్రవాదుల కార్యకలాపాల ప్రతిఘటన

రాజకీయ స్థాయిలో కూడా జరగాలని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5—

పోలీసు చర్యలద్వారా మాత్రమే అధ్యంతరకరమైన సక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలను ఎదుర్కొనడం సాధ్యపడదని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో వివరించారు

వారి కార్యక్రమాలు ప్రజల సమస్యలు, ఇబ్బందులతో ముడిపడివున్నాయని శ్రీచావన్ అన్నారు. అందుచేత వారి కార్యకలాపాలను ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా, రాజకీయ మార్గాలద్వారా మాత్రమే ఎదుర్కొనగలమని కూడా శ్రీ చావన్ వివరించారు.

హోం శాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో కేరళలో కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్. ఎస్. ఎస్, కార్యకలాపాలు, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విషయంలో కేరళ పైజరి మున్నగు సమస్యలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.

మిజో ప్రాంతంలో పరిస్థితి, అస్సాంలోని సరిహద్దు ప్రాంతాలలో ప్రజలకు గుర్తింపు కార్డులు మంజూరు విషయం కూడా చర్చించారు.

మొత్తంమీద కమ్యూనల్ ప్రాతిపదికపై కొత్త జిల్లాలను ఏర్పాటుచేయరాదని, కేరళలో ముస్లిముల మెజారిటీతోవున్న ప్రాంతంలో కొత్తజిల్లా ఏర్పాటు చేయడం తగదని పలువురు భావించారు. ఈ అభిప్రాయంతో కేంద్రహోం మంత్రి ఏకీభవించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో కేరళ పైజరినిగురించి ఒక సభ్యుని వాదనతో కేంద్ర హోం మంత్రి ఏకీభవిస్తూ కేంద్రం బలోపేతంగా వుండాలని అన్నారు. కేంద్రం బలహీనపడే చర్యను కేంద్ర ప్రభుత్వం గైకొనరాదని శ్రీ చావన్ అన్నట్టు తెలుస్తున్నది.

మిజో విద్రోహుల చర్యను దాదాపు అదుపులోకి తీసుకొచ్చినట్లు శ్రీ చావన్ పేర్కొన్నారు. అయితే అప్పుడే విజయం సాధించామని అనలేమని మాత్రం ఆయన హెచ్చరించారు.

మిజో విద్రోహుల కార్యకలాపాలు 1966 లో ప్రారంభమయినప్పటి నుంచి వారి కార్యకలాపాలు తగ్గుతూ వచ్చాయని శ్రీ చావన్ అన్నారు.

హెచ్చు సంఖ్యలో మిజో విద్రోహులు లొంగిపోతున్నారని కూడా హోం మంత్రి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ఉగ్రవాదుల చర్యను "మావోయిస్టుల" చర్యలుగా కొందరు సభ్యులు అభివర్ణించారు.

ఉగ్రవాదుల కార్యకలాపాలు అస్సాం, పశ్చిమ బెంగాల్‌లతోపాటు ఉత్తర ప్రదేశ్ (తూర్పు ప్రాంతం) ఆంధ్ర, కేరళప్రాంతాలకు కూడా విస్తరించినట్టు కేంద్ర హోం మంత్రి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పూర్వపు "తెలంగాణా ఉద్యమం" ప్రాతిపదికగా పుందని అన్నారు.

అయితే ఉగ్రవాదులు అఖిల భారత స్థాయిలో సంస్థను ఏర్పాటు చేసినట్టు సమాచారం అందలేదని శ్రీ చావన్ పేర్కొన్నారు.

కలకత్తాలో ఉగ్రవాదులు బలవత్తరమైన విభాగం వున్నట్టు కూడ ఆయన పేర్కొన్నారు.

ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలు

ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలను గురించి దర్యాప్తు చేయడానికి సంఘాన్ని నియమించాలనే సూచనను కేంద్ర హోం మంత్రి ప్రస్తావించి, ఇటీవల నెలలో జరిగిన పత్రికలహాలలో కొన్నింటిలో ఆర్. ఎస్. ఎస్. పాత్ర వున్నదనే ఆరోపణ వచ్చినట్టు తెలిపారు. అదే విధంగా జమైత్—ఇ—ఇస్లామ్స్, జమైత్—ఉల్—ఉలేమా సంస్థలకు కూడా పాత్రవున్నట్టు ఆరోపణలున్నాయి.

అందుచేత ఆర్. ఎస్. ఎస్, పాత్రను గురించి మాత్రమే పరిశీలించడం సముచితంగా వుండదని ఆయన అన్నారు. మహారాష్ట్రి, యు. పి. కాశ్మీర్, రాంచి, కతియాలో జరిగిన సంఘటనలను గురించి దయాళ్ కమిషన్ దర్యాప్తు జరుపుతున్నదని, ఈ కమిషన్ వివేదిక వివిధ సంస్థల పాత్రను గురించి ప్రస్తావించగలదని ఆయన వివరించారు.

ఢాకాలో నిరసన ప్రదర్శనలు

అయూబ్‌ఖాన్ రాక సందర్భంలో

ఢాకా, డిసెంబర్ 6— ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడిక్కడకు వచ్చారు. ఈ సందర్భంలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ నల్ల జెండాలతో ముఖ్యమైన వీధులలో నిరసన ప్రదర్శనలు జరిగాయి.

ముస్లిం పేరును తప్పుగా ఉచ్చరించిన మంత్రి

పబ్లిక్ సభ్యుని అభ్యంతరం

హైదరాబాద్, డిసెంబర్ 6— న్యాయ శాఖ మంత్రి ఒక ముస్లిం పేరును తప్పుగా పలికినప్పుడు పబ్లిక్ సభ్యుడు శ్రీ అహ్మద్ హుస్సేన్ అభ్యంతరం చెప్పాడు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి జవాద్ హుస్సేన్‌కు బదులు ఈశ్వర్ హుస్సేన్ అని ఉచ్చరించగా శ్రీ అహ్మద్ హుస్సేన్ "ఈశ్వర్ హుస్సేన్ ఏమిటండీ మంత్రిగారూ, హిందూ ముస్లిం ఐక్యత చూపిస్తున్నారు." అని అన్నారు.

శ్రీ లక్ష్మీపతిశాస్త్రి మౌనవ్రత విరమణ

మచిలీపట్టణం, డిసెంబరు 6— గాంధీ తత్వ సమితి అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీపతి శాస్త్రి నేడు తమ 15 రోజుల మౌనవ్రతాన్ని విరమించారు.

బందరు మున్సిఫ్ కైర్కూర్ శ్రీ ఎస్. వేణుగోపాలరావు ఇచ్చిన "హామీ"ని పురస్కరించుకొని ఆయన మౌనం విరమించారు.

ఇండియా - బ్రిటన్‌ల మధ్య సంబంధాల పెంపుదల

కొనసాగింపుకు ఉభయ దేశాలు అంగీకరించినట్టు సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5—

ఉభయ దేశాలమధ్య ప్రస్తుతం వున్న సంబంధాలను, ప్రత్యేకంగా వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చేసే కృషిపై ఇండియా, బ్రిటన్ దేశాలు అంగీకారానికి వచ్చాయి.

మంత్రులు, అధికారుల స్థాయిలో ఇంతో బ్రిటిష్ దేశాలమధ్య జరిగిన చర్చల అనంతరం నేడు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు. ఉభయ దేశాలమధ్య సంబంధాలు ఉభయ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చెందాయని ఆ ప్రకటనలో తెలియజేశారు.

రెండవసారి సంభాషణలు అధికారుల స్థాయిలో వచ్చే సంవత్సరం లండన్‌లో జరుగుతాయని కూడా ఆ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఇంతో—బ్రిటిష్ సంబంధాలను, గతంలో వాటికంటే, భవిష్యత్తు విషయం పరిశీలించు కోవడానికి అప్పుడు తగిన సమయమని ఉభయులు అంగీకరించారు.

ప్రధానితో బ్రిటిష్ విదేశాంగమంత్రి చర్చలు

బ్రిటిష్ విదేశాంగశాఖ స్టేట్ మంత్రి మైకేల్‌స్టూవర్టు నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని సుమారు గంటసేపు చర్చలు జరిపారు.

అంతర్జాతీయ సమస్యలపైన, ఉభయ దేశాల సంబంధాలను గురించి వారు పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకున్నారు.

శ్రీ స్టూవర్టు గత సోమవారం ఇక్కడకు వచ్చిన తరువాత ప్రధానమంత్రిని కలుసుకోవడం ఇది రెండవసారి.

అంతకుముందు శ్రీ స్టూవర్టు రక్షణ శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు, ఉభయ దేశాల రక్షణ విధానాలను గురించి, సమస్యలను గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది. రక్షణ పరికరాల ఉత్పత్తి విషయంలో ఉభయ దేశాల మధ్య సహకారం గురించి కూడా వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

ఇండో—పాక్ సంబంధాల విషయంలో మూడవవ్యక్తి జోక్యం ఎప్పుడు ఉపయోగకరంకాదని ప్రధాన మంత్రి శ్రీ స్టూవర్టుకు నచ్చజెప్పినట్టు తెలుస్తున్నది

రొడీషియా సమస్య

రొడీషియా సమస్య పరిష్కారానికి బలప్రయోగానికి తమ దేశ వ్యతిరేకతను శ్రీ స్టూవర్టు నొక్కిచెప్పారు. ఆర్థిక ఆంక్షలు విధించడమే సరియైన మార్గమని ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వం పంచదార విధానంపై తీవ్ర విమర్శ

రైతుల ప్రయోజనాలను రక్షించాలని లోకసభలో పెక్కుమంది సభ్యుల సూచన

సత్యాగ్రహం చేయగలమని ఆచార్య రంగా ప్రభృతుల హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 5—

ప్రభుత్వపు పంచదార విధానాన్ని నేడు లోకసభలో కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం, డి. ఎం. కె. సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

వంద నిమిషాలపేపు జరిగిన చర్చలో ఇతర పార్టీల సభ్యులు పాల్గొనలేదు. అయితే పెక్కుమంది సభ్యులు ప్రసంగించాలని కోరడంతో చర్చ అసంపూర్తిగా మిగిలింది.

మిల్లులకు అతి తక్కువ ధరకు చెరకు సప్లయి చేయాలని నిర్బంధించే కంట్రోల్ ఉత్తర్వును ముఖ్యంగా విమర్శించడం జరిగింది.

ఈ సమస్యపై చర్చను కాంగ్రెసు సభ్యులు శ్రీ కాశీనాథ్‌పాండే, శ్రీ ఎన్. పి. సి. నాయుడు లేవనెత్తారు.

హర్యానా జారీచేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా జరుగుతున్న రైతుల ఆందోళన గురించి ఆచార్య ఎన్. జి. రంగా ప్రస్తావించి, సకాలంలో రైతులకు సరైనమైన ధరను ఇవ్వకపోయిన పక్షంలో తీవ్ర పరిణామాలు సంభవించగలవని హెచ్చరించారు.

ఈ సమస్యపై "సత్యాగ్రహం" జరపగలమని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ ఆచార్య రంగా హెచ్చరించారు.

"రైతులను అణచివేయగలమని మీరు భావించితే మేము ప్రభుత్వాన్ని అణచివేయగలము" అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ నాయుడు కూడా హెచ్చరించారు.

ఈ సమస్య పార్టీ రాజకీయాలకు అతీతమైనదన్న ఆచార్య రంగా వాదనతో శ్రీ నాయుడు అంగీకరించారు. "రైతులము మేము ఒకటే" అని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులను అణచివేయడాన్ని అనుమతించమని ఆయన అన్నారు.

రైతుల ప్రయోజనాలను పరిరక్షించక పోయిన పక్షంలో వచ్చే సంవత్సరం చెరకును పండించరని, అప్పుడు ప్రభుత్వం పంచదారను దిగుమతి చేసుకొనవలసి వస్తుందని కూడా శ్రీనాయుడు వివరించారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్ రామ్ "ధైర్యం తెచ్చుకొని" పంచదార మిల్లు యజమానులు అంటే భయపడకుండా" ఈ సమస్యను కేంద్ర మంత్రివర్గం ముందుకు తీసుకువెళ్ళాలని పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు సూచించారు.

పండదారను నిర్ణీతమైన ధరకు అమ్మకం చేయడం, రైతులను నష్టపెట్టడంవంటి విధానాలను ఆచార్య రంగా విమర్శించారు.

పంచదారను ఎగుమతి చేయాలని ప్రభుత్వం సంకల్పించిన పక్షంలో నష్టాన్ని ప్రభుత్వం భరించాలని ఆయన అన్నారు.

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు చర్యలు

నాల్గవ ప్రణాళికలో గైకొనవలసినట్టు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5—

ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు ఆర్థిక పురోభివృద్ధిలో సుస్థిరత సాధించడం నాల్గవ ప్రణాళికలో లక్ష్యంగా ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ నేడు వివరించారు

అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులో వార్షికత దృక్పథంతో ఇండియా అభివృద్ధి పథకాలను గురించి శ్రీ గాడ్గిల్ సమీక్షిస్తూ వచ్చే ప్రణాళిక గతంలో నేర్చుకొన్న పాఠాల దృష్ట్యా పుండగలదని అన్నారు. ముఖ్యంగా అతివృష్టి, అనావృష్టి దృష్ట్యా ఏర్పడే పరిస్థితిని దృష్టిలో వుంచుకొని ఆర్థిక వ్యవస్థనుస్థిరతను పరిరక్షించేందుకు పథకాలను నాల్గవ ప్రణాళికలో రూపొందించడం జరగగలదని అన్నారు.

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధనకు చర్యలు గైకొనడం జరుగగలదని కూడా ఆయన వివరించారు. పబ్లిక్ పైప్రైవేటురంగాలసంబంధాలక్రమబద్ధంచేసే మధ్యరకం ఆర్థిక వివాదాలవంటి వాటిని అమలుజరపాలనే దోవన వున్నట్టు ఆయన వెల్లడించారు. అయితే ఆ విధానంస్వరూపం ఆయన వివరించలేదు.

ఆర్థికపురోభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న అసమానత ఈ దేశంలోకూడా వ్యక్తమౌతున్నదని ఆయన అన్నారు. వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేయడానికి ప్రైవేట్ పెట్టుబడి లభించడం లేదని అన్నారు.

వెనుకబడిన రాష్ట్రాలలో సమాన పనులకొరత దృష్ట్యా వెనుకబడిన తనం రాలేదని ఆయన అన్నారు. కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో మిగిలిన ప్రాంతాలకంటే అపారమైన భౌతిక సంపద, వ్యవసాయాభివృద్ధి విద్యుచ్ఛక్తి పెంపులో అవకాశమున్నట్టు ఆయన వివరించారు

కడచిన మూడు ప్రణాళికలలో పొరపాటు జరిగిట్టు శ్రీ గాడిల్ అంగీకరించారు.

హిందూ మహా సముద్రంలో రష్యన్ నౌకలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6— హిందూ మహా సముద్ర ప్రాంతంలో పరిణామాలను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదని సోవియట్ నౌకలు ఆప్రాంతంలోకి కొత్తగా పద్నాలుగు సమాచారం ఏమీలేదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో శ్రీ సీతారాం జైపురియా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

అత్యవసర సర్వీసుల బిల్లు ప్రతిపాదన

లోకసభలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర ప్రతిఘటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5—

తన ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం నిషేధించేందుకు అధికారాలను ఇచ్చే అత్యవసర సర్వీసుల బిల్లును కేంద్ర హోం మంత్రి శ్రీ చావన్ నేడు లోకసభలో ప్రతిపాదించకుండా నివారించడానికి ప్రతిపక్షం నేడు తీవ్ర ప్రయత్నం చేసింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలోఖారీచేసిన ఆర్డినెన్స్‌స్థానే ఈబిల్లును ప్రతిపాదించ సంకల్పించారు.

సాధారణంగా బిల్లును ప్రతిపాదించే దశలో ప్రతిష్టంభించడం జరగదు. అయితే బిల్లు రాజ్యాంగబద్ధమైనది కాదనే సమస్యపై ఈ దశలోనే చర్చ జరగడానికి లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి సమ్మతించారు.

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు ఈ బిల్లు విఘాతం కలిగిస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు వాదించారు.

శ్రీ కె. ఎన్. గుప్త ప్రసంగిస్తూ, ఈ బిల్లును "బ్లాక్ బిల్లు" అని అన్నారు. ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన విరసించారు. ప్రజలు సమ్మె చేసే హక్కును ఈ బిలు హరిస్తున్నదని కూడా ఆయన

టౌన్‌హాల్ నిర్మాణానికి నరసరావుపేటలో నిర్ణయం

పురపాలక సంఘంచే అరలక్ష మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, డిసెంబరు 6— టౌన్‌హాల్ నిర్మాణానికి గుంటూరు జిల్లా నరసరావుపేట పురపాలక సంఘంవారు తమ బడ్జెట్టులో 50 వేల రూపాయలను మంజూరు చేశారు.

నరసరావుపేటపురపాలకసంఘం 1969-70 బడ్జెట్టును ప్రత్యేకాధికారి శ్రీ రామచంద్రన్ ఇటీవల ఆమోదించారు.

బడ్జెట్టులో రోడ్ల మరమ్మతులకు రు. 36 వేలు, రోడ్ల నిర్మాణానికి లక్ష రూపాయలు, ఆదాయంవచ్చే కొట్ల నిర్మాణానికి రు. 45 వేలు, పాయఖానా దొడ్ల నిర్మాణానికి పది వేలు, మార్కెట్లు అభివృద్ధికి పది వేలు, లైటింగ్ అభివృద్ధికి రు. 5 వేలు, ఎలిమెంటరీ స్కూళ్ళ భవనాలకు రు. 20 వేలను కేటాయించారు.

వచ్చే మార్చితో అంతమయ్యే ప్రస్తుత సంవత్సర కాలంలో రోడ్ల మరమ్మతులకు రు. 36 వేలు, ఆఫీసు భవన నిర్మాణానికి రు. 75 వేలు, రోడ్ల నిర్మాణానికి రు. 30 వేలు, మునిసిపాలిటీకి ఆదాయం వచ్చే కొట్ల నిర్మాణానికి రు. 20 వేలు, జంతువధశాల నిర్మాణానికి రు. 23 వేలు, ఇళ్ళ స్థలాల ఏర్పాటుకు రు 28 వేలు, లైటింగ్ అభివృద్ధికి రు. 20 వేలు, ఎలిమెంటరీ స్కూళ్ళ భవననిర్మాణానికి రు. 30 వేలు, ఇతర పనులకురు.42 వేలను కేటాయించారు.

ఇక్కడ నూతనంగా సీమపంది మాంస విక్రయ కేంద్రానికి స్థానిక ప్రభుత్వం పశువుల అనుమతి అవరణంలో శాసన మండలి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రారంభోత్సవం చేశారు, సభకు ఆర్. డి. ఓ. శ్రీ టి. జె సాల్మన్ అధ్యక్షత వహించారు, గన్నవరం పిగ్గరి డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి చంద్రశేఖర్ ప్రసంగించారు, డాక్టరు రాజగోపాల్ అభివందనలను తెలిపారు.

సీమపంది మాంస విక్రయ కేంద్రం

నరసరావుపేట, డిసెంబరు 6— ఇటీవల

శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల సమావేశం

మార్కాపురం, డిసెంబర్ 6— ఇటీవల శ్రీశైలక్షేత్రం కార్యాలయం ఆవరణంలో ధర్మకర్తల సంఘం సమావేశం ప్రెసిడెంటు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి అధ్యక్షతన జరిగినది.

ధర్మకర్తల సంఘం సభ్యులు శ్రీయుతులు కపిలాయి కాళీమాదావు, అనుమోలు శేషగిరిరావు, పాలా వెంకట సుబ్బయ్య, కె. రంగదాసు హాజరయ్యారు.

సమావేశంలో రానున్న శివరాత్రి ఏర్పాట్లు, వసతులగురించి చర్చించారు.

జవాన్‌లను జ్ఞాపకముంచుకొనండి

మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కొరకు సైనిక దళాల పతాక దినోత్సవం (డిసెంబర్ 7) నాడు ధారాళంగా విరాళాలివ్వండి.

భారతీయ నావికా దళం

ఇన్‌స్ట్రక్టర్ బ్రాంచిలో పర్మనెంట్ కమీషన్లు

ఇన్‌స్ట్రక్టర్ బ్రాంచి పర్మనెంట్ కమీషన్లలో నమిబీయే నిమిత్తం భారత మరియు నిక్కం, భూటాన్ పౌరుల (పురుషుల మాత్రమే) నుండి దరఖాస్తులు కోరబడుచున్నది.

అర్హత: అభ్యర్థులు (1) అవివాహితులై వుండవలెను. (భార్యా విమోచనులు, విడాకులిచ్చిన వారికి ఈ నిబంధన వర్తించదు) (2) ది. 1.4.1969 లేక నాటికి వయస్సు 21—25 సంవత్సరముల మధ్య వుండవలెను, గ్రాడ్యుయేట్లు, ఫస్ట్‌క్లాస్ పాస్ లేక సైన్స్ డిగ్రీ ఎగ్జిక్యూటివ్ లెక్కలు లేక ఫిజిక్సు ప్రధానమైన సబ్జక్టుగా కలిగి ఫస్ట్ లేక సెకండ్ క్లాస్ అనర్స్ ఉత్తీర్ణత లేదా ఇంజనీరింగ్ పట్టభద్రులు

ఎన్నిక మరియు శిక్షణ: అభ్యర్థులు ముందుచూపుగానే తగిన వారుగా పరిగణింపబడిన ఎడంలో వారిని సర్వీసెస్ సెలక్షన్ బోర్డువారు ఇంటర్వ్యూ చేస్తారు. ఎన్నికైన అభ్యర్థులకు దాదాపు ఆరునెలలపాటు శిక్షణ యిస్తారు. అభ్యర్థులు ఒక సంవత్సరం వరకు ప్రొబేషన్‌లో వుంటారు.

ప్రాస్పెక్టస్: ప్రవేశం తదుపరి రు. 400. తదితర అలవెన్సులతో యాక్టింగ్ ఇన్‌స్ట్రక్టర్ సబ్ లెఫ్టినెంట్ ర్యాంక్ యిస్తారు. నెలకు రు 1300 వరకు యివ్వబడే బయిమ్ స్కేలు ప్రమోషన్, లెఫ్టినెంట్ కమాండర్ ఇన్‌స్ట్రక్టర్ ర్యాంకుకు వుంటుంది. అంతకు పై ప్రమోషన్ సెలక్షన్ ద్వారా జరుగుతుంది. ఎన్నిక ద్వారా ఇన్‌స్ట్రక్టర్ కమాండర్‌గా ప్రమోట్‌కాని అధికారి 24 సంవత్సరాలపాటు కమీషన్డ్ సర్వీస్ పూర్తయిన తదుపరి బయిమ్ స్కేలు కమాండర్‌గా ప్రమోట్ కావచ్చును.

విధులు: ఇండియన్ నేవీయొక్క ఎస్టాబ్లిష్‌మెంట్సు/శిక్షణ నౌకలలో పనిచేస్తున్న అధికారులకు మరియు నావికులకు సైంటిఫిక్ అండ్ మేకానికల్ డిపార్టుమెంటు ఇన్‌స్ట్రక్టర్ అధికారి బోధించవలెను అంతేకాకుండా భూమిపైన మరియు నీటిపై ప్రయోజిస్తున్నప్పుడు కూడా సాధారణ విద్యా సంబంధమైన కార్యక్రమాన్ని కొనసాగించవలెను. బ్రయింగ్ పూర్తయిన తర్వాత వాతావరణ ఎరిగోధన కార్యక్రమాన్ని కూడా వారు చేపట్టాలని కోరబడవచ్చును.

దరఖాస్తుచేసే విధము: దరఖాస్తు సాదాపేపరుపై క్రింద నుదహరించబడిన వివరాలతో (టైపుచేసైనా లేదా నీటైన దస్తూరితో వ్రాసి) వయస్సు, విద్యార్హతలు, ఎస్.సి.సి.సి తదితర ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లను పేర్కొన్న అటెస్టు చేయబడిన కాపీలను జతపరచి లేదా 28-12-1968 నాటికి డైరెక్టర్ ఆఫ్ పర్సనల్ సర్వీసెస్, నావల్ హెడ్ క్వార్టర్సు, డి. హెచ్. క్యూ. పోస్ట్ ఆఫీస్, న్యూఢిల్లీ -11 కు చేరునట్లు పంపవలయును.

దరఖాస్తు పంపే కవరుపై "ఇన్‌స్ట్రక్టర్ బ్రాంచిలో ఆఫీసర్లుగా చేరుటకు దరఖాస్తు" అని వ్రాసి రిజిస్టర్డుపోస్టులో పంపవలెను. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు వారి పై అధికారుల ద్వారా దరఖాస్తు చెయవలెను.

(1) మెట్రిక్/హయ్యర్ సెకండరీ లేక దానికి సమమగు యోగ్యతా పత్రంలో పేర్కొనబడిన పూర్తి పేరు (పెద్ద అక్షరములలో, విడివిడిగా) (2) మరల దరఖాస్తు చేసున్నట్లయితే ఇదివరకు దరఖాస్తులో వ్రాసిన పేరునే వ్రాయవలెను. పేరులో మార్పులున్నట్లయితే కారణములు వివరముగా తెలుపవలెను. లేనిచో దరఖాస్తు పరిశీలింపబడదు. (3) పూర్తి పోస్టల్ అడ్రెస్ (4) 1-4-1969 నాటికి వయస్సు (5) తండ్రి పేరు (పూర్తిగా) (6) విద్యార్హతలు (7) పాస్ అయిన పరీక్ష: మెట్రిక్ లేక దానికి సమమగు పరీక్షనుంచి ప్రస్తుతం పాసయిన పరీక్ష వరకు (8) స్కూలు/కాలేజ్/విశ్వవిద్యాలయం పేరు. (9) ప్రతి పరీక్ష పాసయిన సంవత్సరం (10) ప్రతి పరీక్షలో పొందిన క్లాస్/డివిజన్. (11) మొత్తం మార్కులు శాతం. (12) ఎన్. సి. సి. స్పోర్ట్సు, గేమ్సు రికార్డు యొక్క వివరములు (13) అనువు అర్హతలు (ఏవైనా) (14) నైపుణ్యం. లేక నావికాదళం లేక పై మోనికదళం ఇంటర్వ్యూకు లోగడ హాజరైనారా? అయిన పక్షంలో కోర్సు/బ్రాంచ్, తేదీ. ఇంటర్వ్యూ జరిగిన స్థలము మరియు దాని ఫలితం. (15) విద్య పరిమించుకొన్నప్పటినుంచి మీరు చేసిన వృత్తి వివరముల చిన్న సమీక్ష (16) సంతకం, దరఖాస్తుచేయు తేదీ. (17) సాక్షి సంతకం, పూర్తి చిరునామాతో.

దేశరక్షణలో పాల్గొనండి

davp 68/434.

కేంద్రమంత్రులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, డాక్టర్ కె ఎల్. రావు, రాష్ట్రమంత్రి శ్రీ జె. వి. సి సింగరావుగారలు ఇందరు వచ్చిన సందర్భంలో స్థానిక మునిసిపల్ కౌన్సిల్, కృష్ణాజిల్లా వాణిజ్యమండలి సంయుక్తంగా సన్మానం జరిపినప్పుడు సన్మాన పత్రం చదివి సమర్పిస్తున్న కృష్ణాజిల్లా వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ మునుసూరి జగన్నాథరావు

నంద్యాలసమితిలో సామాజిక అభివృద్ధి కార్యకలాపాలు

బడ్జెట్టులో రు. 232 వేల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, డిసెంబరు 6— పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో 1968—69 బడ్జెట్టు సవరణలను 1969—70 బడ్జెట్టు అంచనాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

వ్యవసాయానికి రు. 50 వేలు. పశుపోషణకు రు. 57వేలు. సామాజికాభివృద్ధికి రు. 232 వేలు, సాంఘిక సంక్షేమం కొరకు రు. 16 వేలు, చిన్ననీటి వనరులకు రు. 16 వేలు, ప్రాథమిక విద్యకు రు. 72 వేలు, గ్రామీణ నీటి సరఫరా పథకానికి రు 27 వేలు. బలవర్ధక ఆహార పథకాలకు రు 40 వేలను కేటాయించారు.

సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ వై. ఎల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ట్రాక్టర్ల యజమానుల సంఘం

నంద్యాల, డిసెంబరు 6— స్థానిక ద్వారకా లాడీలో జిల్లాలోని ట్రాక్టర్ల యజమానులు మొన్న సమావేశమయ్యారు.

సమావేశంలో ట్రాక్టర్లు ఉపయోగించే రైతులకుగల కష్టనష్టాలను చర్చించి. వాటిని తొలగించుకోవడానికి ప్రభుత్వంతో విడిదించడానికి రాయబారం పంపడానికి తీర్మానించారు.

"కర్నూలు జిల్లా వ్యవసాయ ట్రాక్టరు ఓనర్సు అసోసియేషన్"గా ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ గురిజాల తిమ్మారెడ్డి, కార్యదర్శి: శ్రీ వంగూరి చంద్రమౌళీశ్వరరెడ్డి, కోశాధికారి: శ్రీ ఎరదోలు సుబ్బారెడ్డి. సభ్యులు: ట్రాక్టర్ల యజమానులు అందరు.

ఖమ్మం జిల్లా కలెక్టరుకు వీడ్కోలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబరు 6— జిల్లా కలెక్టరు శ్రీ మహ్మద్ ఆలీఖాన్ ఇక్కడినుంచి బదిలీ అయి వెడుతున్న సందర్భంగా స్థానిక వర్తక సంఘం, ఖమ్మం వర్తక సంఘం భవనంలో వీడ్కోలు సభను ఏర్పాటుచేశారు. కార్యదర్శి శ్రీ వీరవెల్లి నరసింహారావు అహూతులకు స్వాగతం పలికారు. శ్రీ అర్వపల్లి రాధాకృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ గెల్లా కేశవరావు, సుగ్గల తిరుపతిరావు, మిర్యాలగూడ నారాయణగుప్త, కోనా విశ్వనాథ కొండిమళ్ళ చంద్రశేఖరం గుప్త ప్రభృతులు కలెక్టరు శ్రీ అహమద్ ఆలీఖాన్ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

జనసంబంధ శాఖ కార్యాలయంలో స్థానిక జర్నలిస్టులు కూడా ఆయనకు వీడ్కోలు చెప్పారు.

కొత్తగా జిల్లాకలెక్టరు భాధ్యతలను స్వీకరించిన శ్రీ పేమ్‌రాజ్ మాధుర్, పలువురు జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

జనసంబంధ శాఖాధికారి శ్రీ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలను తెలిపారు.

ఆనందామృత ఆశ్రమంలో శ్రీ వి. వెంకటేశ్వర్లుకు సన్మానం

మార్కాపురం, డిసెంబరు 6— ఇక్కడకు మూడుమైళ్ళ దూరాన వున్న శ్రీ ఆనందామృత ఆశ్రమంలో మొన్న శ్రీ వారాణాశి నాగమాణిక్య ధర్మరాజు అధ్యక్షతన శ్రీ ఉలవపూడి వెంకటేశ్వర్లుకు సన్మానం జరిగినది.

శ్రీ వెలికాల వీరభద్రయ్య, శ్రీ వెంకటేశ్వరరావు చతుర్విధ వాయిద్య గాత్ర సమ్మేళనంలో నిపుణతను తెలిపి, కొనియాడారు.

సన్మాన పత్రాన్ని, నూతన వస్త్రాలు, రజత పతకాలను కళాకారులు సమర్పించి సన్మానించారు.

శ్రీ బాలస్వామి, శ్రీ వెలికాల చిన్నవీరభద్రయ్య ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ వారాణాశి కాంతాభట్టరాజు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది. శ్రీ వెంకటేశ్వరరావు ప్రదర్శన ఇచ్చారు.

'భాగవతాన్ని మరల వ్రాయడం అనవసరం'

కాకినాడ సాహిత్య సభలో స్వామి శివశంకర అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" పత్రికవిది)

కాకినాడ, డిసెంబరు 6— "ఇమ్మెర పోతన మహాకవి, ఆయన భాగవతాన్ని అరితంగా, రసోదంచితంగా తీర్చిదిద్దారు. భక్తిపారవశ్యంతో రచించడంవల్ల భాగవతానికి సారళ్యమూ, మాధుర్యమూ అబ్బినవి. అందువల్లనే భాగవతం తెలుగువారికి బాగా సన్నిహితమైంది. తిరిగి భాగవతాన్ని ఎవరైనా వ్రాయ ప్రయత్నించడం అనవసరం, అవివేకం" అని స్థానిక సాహిత్యలహరి అధ్యర్యాన మొన్న జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ శివశంకరస్వామి అభిభాషించారు.

సభకు శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి అధ్యక్షత వహిస్తూ, నవ్యసాహితి వికాసాన్ని సమీక్షించారు.

శ్రీ శివశంకరస్వామి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "సంఘంలో కుళ్ళును వెలికితీసి విమర్శించవలెనని, అది కవుల కర్తవ్యమని కొందరంటారు. అది సరికాదని నా అభిప్రాయం, అందుకు ప్రత్యేకంగా కొన్ని వ్యవస్థలు వున్నాయి. కవి నిత్యజీవితంలో పీడితులు అన్నవారికి ఆనందం కలిగించే రచనలు చేస్తే చాలు."

సాహిత్యలహరి కార్యదర్శి శ్రీ వేదుల కొండ శ్రీహరిరావు తొలుత సదస్యులకు స్వాగతంపలికారు. చివరలో శ్రీ రామకృష్ణ భరద్వాజ వందనసమర్పణం చేశారు.

కాకినాడలో గురజాడ అప్పారావు జయంతి

కాకినాడ, డిసెంబరు — స్థానిక కల్పనా సాహితి అధ్వర్యాన శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షతన ఎస్. జి. జి ఒ. హాల్‌లో ఇటీవల గురజాడ అప్పారావు జయంత్యుత్సవం జరిగినది. కల్పనా సాహితి సభ సంధాత శ్రీ ఎస్. ఎ. పద్మనాభశాస్త్రి స్వాగతం పలికారు.

శ్రీ కృష్ణశాస్త్రి తమ లిఖితపూర్వక ప్రసంగంలో తాము విద్యార్థిగా విజయనగరంలో వున్నరోజుల నుండి అప్పారావుగారి అమరణాంతం వరిదియం పెంపొందుతూ వచ్చినదని, ఆయన నిశితదర్శనకల మేధావి అని వివరించారు.

శ్రీ సోమసుందర్, శ్రీ జానకీదాసు సభకు మాట్లాడారు.

ఈ సందర్భంగా జరిగిన కవిసమ్మేళనంలో శ్రీమతి కొండపల్లి కోటేశ్వరమ్మ, శ్రీయుతులు సోమసుందర్, చైతన్య, చైతన్య. వి. ఎస్. కృష్ణంరాజు, జ్ఞానానంద కవి, ఎస్. ఎ. పద్మనాభశాస్త్రి పాల్గొన్నారు.

పండిత పరిషత్తు

కాకినాడ, డిసెంబరు 6— మొన్న స్థానిక మునిసిపల్ హైస్కూలులో "ఆంధ్రవిద్యాభూషణ" శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షతన తూర్పుగోదావరి జిల్లా పండిత పరిషత్తు ప్రాంతీయ సమావేశం జరిగినది. శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులు, శ్రీ వి. ఎస్. రెడ్డి, శ్రీ ఆకెళ్ళ శేషాద్రి ఉపన్యసించారు. తీర్మానాలను కార్యదర్శి శ్రీ కందుకూరి చినరామచంద్రమూర్తి ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

నీళ్లలో పాలు

కందుకూరు, డిసెంబరు 6— నెల్లూరు జిల్లా కందుకూరు పంచాయతీ కొండముడుపాలానికి చెందిన ఒక పాల వర్తకుడు పాలలో 78 శాతం నీళ్ళు కలిపాడు. మరొకరు 69 శాతం నీరు, వేరొక అమ్మి 8 శాతం నీరు కలిపారు.

దీనిని పంచాయతీ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సిహెచ్. వి. సుబ్బారావు పట్టుకొని కేసులు పెట్టారు. జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ఇటీవల విధించిన ఆహార కల్తీ నిరోధక చట్టం కింద ఐదుగురికి వరసగా మూడు వందల రూపాయలు, రు 250, రు. 150 లు జరిమానాలను విధించారు.

ఆకాశవాణి

ఆదివారం డిసెంబర్ 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 యువభారతి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 3.00 "సప్తపది" నాటిక, సా॥5-55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.45 లలిత సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పంటసీమలు, 8.15 చిత్రతరంగిణి 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 రాగం. తానం, పల్లవి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 విజయవాడ పలకే, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, 6.30 గ్రామసీమలు., 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 దేశభక్తి గేయాలు 7.45 తరుణభారతి, 8.25 ఈ మాసపుపాట, 8.30 మీరుకోరిన పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

మ॥ 2.00 చిత్రపథ్‌సే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధసంగీత్, 2.30 బచ్చాంకేలియే, సా॥ 9.00 చిత్రపథ్‌సే. 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్యసంగీతం, 7.30 చిత్రగానం, 8.00 పెట్లిశ్రీ. 10.30 హిందూస్థానీ సంగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 టి, ఇ, విజయలక్ష్మి 12.30 సూర్యకాంతి, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, 3.00 మీరు కోరిన పాటలు, 3.30 ఎన్‌టంబి శబ్ద చిత్రం సా॥5.30 చిత్రగానం 6.15 కార్యక్రమ వివరణ, 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ప్రసంగం 11.05 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ పలకే, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 అటవిడుపు, 9.15 మద్రాస్ ఎ పలకే, 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 పాపకోసం సంక్షిప్త శబ్ద చిత్రం, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ పలకే, 7.00 తెలుగులో వార్తలు, 7.30 గీతమాలిక, 8.00 కె. కల్పకం 8.45 హిందీలో వార్తలు, 9.00 అంగిములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే 10.30 జనగణమన ప్రసార సమాప్తి

తోనాం గ్రామం వరకు రైల్వే పొడిగింపు

సాలూరు మునిసిపల్ కౌన్సిల్ సూచన

సాలూరు, డిసెంబరు 6— శ్రీకాకుళం జిల్లా సాలూరు మునిసిపల్ కౌన్సిల్‌వారు ఇటీవల చెయిర్మన్ శ్రీ ఎ. ఎదుకు నాయుడు అధ్యక్షతన సమావేశమయి ఈ కింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"సాలూరు-బొబ్బిలి రైల్వేలో ప్యాసింజరు ట్రావిల్ కంటె, గూడ్సుట్రావిల్ ఎక్కువై ప్రజలకు ప్రయోజనకరంగా వున్నప్పటికి, ఆ లైన్‌ను తీసివేస్తారని వదంతులు వింటున్నాము.

"ఒరిస్సా సరిహద్దులోవున్న గిరిజనులతోకూడిన సాలూరు తాలూకా ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఇది వుండడమేకాక ప్రస్తుతం తగాదాలతోవున్న కొటియా గ్రూపు గ్రామాలు అందువాటులోవుంది. భవిష్యవద్ద గ్రాఫైట్ మాంగనీస్ మొదలయినవాటి రవాణాకొరకు సాలూరు-బొబ్బిలి లైన్ ఉపయోగకరంగా వుంటుంది.

"లైన్‌ను వుండడమేకాక, సాలూరుకు పది మైళ్ళ దూరంవున్న తోనాం గ్రామం వరకు దానిని పొడిగించవలసినదిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలవారిని కోరుచున్నాము."

భీమడోలు సమితి గ్రామాలకు విద్యుచ్ఛక్తి

భీమడోలు, డిసెంబరు 6— భీమడోలు పంచాయతీలోని తొమ్మిది గ్రామాలకు త్వరలో విద్యుచ్ఛక్తి సప్లయి చేసే విషయానికి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం తుదిమాటు ఇచ్చారు.

డిసెంబరు నెల అంతానికల్లా తొమ్మిది గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుందని హామీ ఇవ్వబడింది. మరొక ఎనిమిది గ్రామాలకు 1969 సంవత్సరం జనవరి మధ్యకాలానికి విద్యుచ్ఛక్తి అందుతుంది.

సుందర నగరంగా మైసూరు పట్టణం

తీర్చిదిద్దవలెనని మునిసిపల్ కౌన్సిల్ శత వార్షికోత్సవంలో గవర్నరు, ముఖ్యమంత్రి ఆశంస

మైసూరు, డిసెంబర్ 6— దేశ, విదేశ పర్యాటకులను ఆకర్షించే విధంగా సుందర నగరమైన మైసూరును మనోహరంగా తీర్చిదిద్దాలని, నగర పౌరుల్యానికి బహుదా కృషి చేయాలని నగర పురపాలక సంఘసభ్యులను రాష్ట్రగవర్నర్ శ్రీ పాకర్, ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులపాటు జరిగే నగర పురపాలక సంఘం శతవార్షికోత్సవాలను రంగాచార్యులు స్మారక టౌన్‌హాలు వద్ద మొన్న సాయంత్రం శ్రీ వాకర్ ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ పాటిల్ అధ్యక్షత వహించారు.

మునిసిపల్ అధ్యక్షులు శ్రీ వి. సి. లింగయ్య స్వాగతోపన్యాసంచేస్తూ ఈ పురపాలక సంఘం స్థాపించి 106 సంవత్సరాలు అయిందని తెలియచేశారు.

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ పుట్టస్వామిగౌడ్‌ను పరిచయంచేశారు.

పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అనంతరామయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ దాసమురిక్కు గాన కచేరీ చేశారు.

నాటికల ప్రదర్శన

విజయవాడ, డిసెంబర్ 6— స్థానిక సబ్బాజ కళాసమితి వారు తమ సప్తదశ వార్షికోత్సవ కార్యక్రమంగా "మనసు మారని మనిషి" (రచన: కప్పగంతుల), "ప్రేమలో పైత్యం" (రచన: గొల్లపూడి మారుతీరావు) నాటికలను సమర్పించారు. శ్రీ సిహెచ్. కనీర్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ రెండు నాటికలు స్థానిక కైసు మిల్స్ అసోసియేషన్ భవనంలో ప్రదర్శితమయ్యాయి.

బస్సు ప్రమాదంలో 20 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, డిసెంబరు 6— నార్కెట్‌పల్లి నుండి నాగార్జునసాగరు వస్తున్న ఆర్. టి. సి. బస్సు ఇక్కడకు 24 మైళ్ళ దూరాన నల్లగొండ-నాగార్జునసాగరు మధ్య ఆలియాబాద్దులో గోతిలో పడ్డం వలన 21 మంది ప్రయాణీకులు చెప్పులు తగిలిరట్లు తెలియచున్నది.

చెప్పులు తగిలినవారిలో కొందరిని నల్లగొండ హాస్పిటలుకు చేర్చారు.

ప్రమాదంలో గాయపడినవారికి ఆర్. టి. సి. వారు ఎలాంటి సహాయం అందచేయలేదని నాగార్జునసాగరు హాస్పిటలులో చేర్చిన ప్రయాణీకులకు తెలుస్తున్నది.

ప్రమాదానికి గురయిన ఒక ప్రయాణీకుని వద్ద వున్న అయిదు వందల రూపాయలను ఎవరో కాజేసినట్లు, అతనికి తలపైన బలమైన గాయం కలిగినందున తన వద్ద వున్న డబ్బు ఎలా పోయిందో, తనకు తెలియదని నాగార్జునసాగరు హాస్పిటల్‌లో తెలియచేశాడు.

నాగార్జున సాగరు హాస్పిటల్‌వారికి ప్రమాదం తెలియచేసిన వెంటనే అంబులెన్సు వ్యాన్లను పంపించారు. ప్రమాదానికి గురయిన వారు హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.

బొబ్బిలి: స్థానిక సాహిత్య సమితి

మొన్న 'నా రచనలు-సాహిత్య ప్రయోజనం' అనే విషయంలో సదస్సును ఏర్పాటుచేసినది శ్రీ పంగులూరి లక్ష్మీనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ కొమారి శ్రీరామమూర్తి స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనాయుడు ప్రముఖులను పరిచయంచేశారు. సర్వశ్రీ కొమ్మిది రాయుడు, శ్రీనివాస లక్ష్మీనారాయణ మూర్తి, శ్రీ పోలిశెట్టి, పాలెపు వీరభద్రుడు, కోమారి శ్రీరామమూర్తి, ఆనంది వాడాలమూర్తి, ఆనంది రామారావు, కొమ్మిది వీరభద్రుడు, అనంది రామకృష్ణ సదస్సులో పాల్గొన్నారు. కడ్డీనాదు శ్రీ పిల్లంటి అప్పలస్వామి వందన సమర్పణం చేశారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 49

Applications are invited for undermentioned posts. Age as on 1.1.69 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 136, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 6th January, 1969 (22th January, 1969 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 7, 10, 11 and 12 permanent. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 6, 8 and 9 temporary but likely to be made permanent. Posts at S. Nos. 15 and 16 temporary but likely to continue indefinitely. Post at S. No. 14 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 13, 17 and 18 temporary but likely to continue.

Post at S. No. 13 reserved for a Scheduled Castes candidate. Posts at (c) and (i) of S. No. 3 and post at S. No. 13 reserved for Scheduled Castes candidates failing which

బాపట్ల తాలూకాలో మంచినీటి బావుల త్రవ్వకం

రిగ్‌ల సరఫరాకు ప్రభుత్వం నిశ్చయించినట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటన

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయిని చట్ట సమ్మతమైన సంస్థ ఏర్పాటుచేసే ఉద్దేశంలేదని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 6—

బాపట్ల తాలూకాలో మంచినీటి బావుల త్రవ్వకానికి రిగ్‌లను సప్లయి చేయదలచినట్టు నేడు అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి రాజు తెలియజేశారు.

శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ జి. వెంకట రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

శ్రీ జి వెంకటరెడ్డి, తదితర సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ వి. బి. రాజు బదులుచెబుతూ, దుర్భిక్ష నివారణ కృషిని సమన్వయపరచడానికి రాష్ట్రస్థాయిని అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. చట్టసమ్మతమైన సంస్థను ఏర్పాటుచేసే ఉద్దేశంలేదని ఆయనఅన్నారు.

దుర్భిక్షనివారణ కార్యక్రమాలపై ధనాన్ని క్రమంగా వినియోగించడంలేదని శ్రీ అంజనరెడ్డి (ఇండిపెండెంట్)పిలా దు చేశారు.

నవంబర్ 15 వ తేదీ వరకు దుర్భిక్ష నివారణ కృషిపై 8.1 కోటు ఖర్చు అయింది.

మరొక ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, జిల్లాలలో నిర్వహించిన దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను సమీక్షించడానికి జిల్లా పరిషత్తులకు అధికారాలను అప్పగించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

బాపట్ల మునిసిపల్ చైర్మన్

శ్రీ యడవల్లి సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, డిసెంబర్ 6— శ్రీ యడవల్లి సూర్యనారాయణ బాపట్ల మునిసిపల్ చైర్మన్‌గా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఒంగోలు సబ్‌కలెక్టరు శ్రీ యు. వి. రామచంద్రరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లలోను 23 మంది హాజరయ్యారు.

కడచిన నెలలో శ్రీ కె. భావనారాయణపై అవిశ్వాసం ప్రకటించి తొలగించిన కారణంగా కొత్త ఎన్నిక జరగవలసి వచ్చింది. స్వతంత్రపార్టీ సభ్యుడు మునిసిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం ఇదే ప్రథమం.

బళ్ళారి పురపాలక సంఘం

బళ్ళారి, డిసెంబరు 6— నిన్న ఇక్కడ జరిగిన పురపాలక సంఘం ప్రత్యేక సమావేశంలో శ్రీ కె. భాస్కర నాయుడు అధ్యక్షుడుగాను, శ్రీ వై. రామచంద్రరావు ఉపాధ్యక్షుడుగాను బళ్ళారి మునిసిపాలిటికి ఎన్నికైనారు.

వీరిరువురు ఈ నెల 31 నుంచి పదవులు నిర్వహిస్తారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన

శిక్షలుపడినవారి విడుదల విషయమై ప్రభుత్వం పరిశీలన

హైదరాబాద్, డిసెంబర్ 6 — ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో శిక్షలు పడినవారిని విడుదలచేసే సమస్యను ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నట్టు నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

న్యాయ మంత్రి శ్రీ టి. వి. రామారావు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, గాంధి శతజయంతి జ్ఞాపకార్థం మరణశిక్షలను యావజ్జీవ శిక్షలుగా మార్చినట్టు ప్రకటించారు.

ఒక అనుబంధ ప్రశ్నకు బదులుచెబుతూ గాంధి శతజయంతి సంవత్సరంలో ఖైదీలపట్ల అవలంబించవలసిన వైఖరి గురించి కేంద్రం నుంచి రాగల సూచనలకోసం రాష్ట్రప్రభుత్వం నిరీక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో గింజ ధాన్యాల ఉత్పత్తి

తగ్గినట్టు అధికార వార్త

హైదరాబాద్, డిసెంబరు6—రాష్ట్రంలో కందులు కాక ఇతర గింజధాన్యాలు 1968–69 ఆగస్టు చివరవరకు 11 లక్షల 49 వేల 8 వందల ఎకరాలలో వండించినట్టు, కడచిన సంవత్సరం ఇదే వ్యవధిలో 12 లక్షల 22 వేల ఎకరాలలో సాగు అయినట్టు ఇందువలన 6 శాతం వంట తగ్గిందని అధికార వివేదిక వలన తెలుస్తున్నది.

వ్యవసాయ లెక్కల సేకరణను బట్టి 1967–68 లో ఖరీఫ్ పంటకు 15 లక్షల 38 వేల 5 వందల ఎకరాలలో సేద్యం జరిగింది. అంటే అప్పటికన్న 26 శాతం తగ్గిందన్నమాట.

కొర్రం సర్పంచ్ హత్య కేసు

సెషన్స్ విధించిన మరణదండన హైకోర్టుచే కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— "తగినంతగా ఎట్టి సాక్ష్యం లేకుండానే సెషన్స్ న్యాయమూర్తి ఫిర్యాదీలకు మరణదండన విధించడం నిజంగా గగుర్పాటు కల్గించేదిగా" ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు మహమ్మద్ మీర్జా చెన్నపరెడ్డి మొన్న అభిప్రాయపడుతూ పెద్దింటి సుబ్బయ్య (అలియాస్ స్వామి), చింతకాయల రామయ్యలకు ఒక హత్య కేసులో నల్లగొండ సెషన్స్ జడ్జి విధించిన మరణశిక్ష తీర్పును కొట్టివేశారు.

ఇద్దరు ఫిర్యాదీలను, మరి అయిదుగురిని గత నెల 20 వ తేదీ సాయంత్రం ఇంటికి తిరిగి వస్తూవుండగా కొర్రం గ్రామ సర్పంచ్ శ్రీ జోగిరెడ్డి హత్యకు బాధ్యులన్న ఆరోపణపై సెషన్స్ జడ్జి న్యాయ విచారణ జరిపారు.

గొడ్డళ్ళు సేకరించబడిన ప్రదేశాలను ఫిర్యాదులు పేర్కొంటూ తమ దుస్తులకు రక్తపు మరకలు వున్నాయన్నారు. ఈ సాక్ష్యంపైనే వారికి శిక్ష విధిస్తూ మిగిలిన అయిదుగురు నిర్దోషులని సెషన్ జడ్జి తీర్పు ఇచ్చారు.

గొడ్డళ్ళ సేకరణ నమ్మదగినది కాదని. అలా కాకపోయినా హత్యానేరంపై ఎవరికైనా శిక్ష విధించడానికి ఆ సాక్ష్యం చాలదని, కనుక అప్పీలును న్యాయమూర్తులు అమోదించారు

ఇండో – బర్మా సరిహద్దు గుర్తింపు

రంగూన్, డిసెంబరు 6— ఇండియా బర్మాల మధ్య 837 మైళ్ళ పొడవుగల సరిహద్దు గుర్తింపు ప్రారంభమైనట్టు బర్మా విదేశాంగశాఖ మొన్న ప్రకటించింది.

ఈ కార్యక్రమం గత ఆదివారంనాడు ప్రారంభమైనదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



బజారులో తిరిగే పశువు పొడవగా, బందరు పట్టాభి మార్కెట్టులో చనిపోయిన దురదృష్టవంతుడు

కేరళలో మరొక ప్రముఖ ఉగ్రవాది అరెస్టు

తెల్లిచేరి సంఘటనతో సంబంధం వున్నట్టు అనుమానిస్తున్న మాధవన్ లొంగుబాటు

కాలికట్ సబ్-జెయిల్‌లో మిస్ అజితా ప్రభృతుల రిమాండు

కాలికట్, డిసెంబర్ 6—

ప్రముఖ ఉగ్రవాది అలుంగళ్ శ్రీధరన్‌ను నిన్న మనంతోడి సమీపాన కల కుట్టుపురూ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. పూల్పల్లి సంఘటనతో ఈయనకు సంబంధం కలదని పోలీసులు తెలియజేశారు.

వర్కీస్ అను ఉగ్రవాద నాయకుడు వరరీలో వున్నాడని. ఆయన సహచరులలో శ్రీధరన్ ఒకడని పోలీసులు చెప్పారు.

తెల్లిచెరి పోలీసు స్టేషన్‌పై జరిగిన దాడితో సంబంధం వున్నట్టు అనుమానిస్తున్న మాధవన్ అను మరొక ఉగ్రవాది నిన్న పోలీసులకు లొంగిపోయారు.

మందాకినీ నారాయణన్ ప్రభృతులకు రిమాండు

తెల్లిచెరి, డిసెంబర్ 6—నక్సలైట్ లీడర్ కున్నిక్కాళ్ నారాయణన్ సతీమణి మందాకినీ నారాయణన్ సమేతంగా 48 మందిని నిన్న ఇక్కడి జుడిషియల్ సబ్–మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరచారు. వారిని కన్నూరు సెంట్రల్ జెయిల్‌లో డిసెంబర్ 19 వ తేదీ వరకు రిమాండుచేస్తూ మేజిస్ట్రేట్ ఉత్తరువు చేశారు.

తెల్లిచెరి పోలీసు స్టేషన్ ముట్టడికి నవంబర్ 22వ తేదీన చేసిన విఫలయత్నం సందర్భంలో పేర్కొన్న దినాలలో వీరు అరెస్టు అయ్యారు.

కాలికట్ జెయిల్‌లో మిస్ అజిత

కాలికట్, డిసెంబరు 6— కేరళ నక్సలైట్ ఉద్యమ నాయకురాలు మిస్ అజితాను, మరి అయిదుగురిని మనంతోడి మేజిస్ట్రేట్ రిమాండు చేయగా, మొన్న ఇక్కడి సబ్–జెయిల్‌కు తీసికొని వచ్చారు.

ఒకప్పుడు విద్యార్థి నాయకుడుగా వున్న ఎలిచ్చ ప్రసాద్‌ను, మరి నల్లురిని కూడా నిన్న కాలికట్ తీసికొని వచ్చారు. తర్వాత వారిని వెతిరి సబ్–జెయిల్‌కు సంపారు.

మిస్ అజితాకు కాళ్ళమీద పెక్కు గాయాలు అయ్యాయి. ఆమెను మొన్న మనంతోడిలో డాక్టరు పరీక్షించారు.

శ్రీమతి గౌరి థామస్ విమర్శ

కాలికట్, డిసెంబర్ 6— కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు రెవిన్యూ మంత్రిణి శ్రీమతి గౌరిథామస్ నిన్న రాత్రి ఇక్కడ ఒకబహిరంగసభలో మాట్లాడుతూ, ఉగ్రవాద నాయకుడు కున్నిక్కాళ్ నారాయణన్ కేంద్ర ప్రభుత్వం "ఏజెంట్" అని ఆరోపించారు. కేరళలో విప్లవోద్యమాన్ని బూచీ చేయడమే ఈ "దుస్సాహసికుల" ఆశయమని ఆమె అన్నారు.

ఉగ్రవాదుల దాడులు "తమాషా": గోపాలన్ వ్యాఖ్య

మెంగుళూరు, డిసెంబర్ 6— కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ తెల్లిచెరి, పూల్పల్లి పోలీసు స్టేషన్లపై ఉగ్రవాదులు చేసిన దాడులు "తమాషా" అని అభివర్ణించారు.

వారు బాధ్యతారహితమైన చర్యలద్వారా విప్లవాన్ని హాస్యాస్పదం చేసినట్టు కమ్యూనిస్టు నాయకుడు విలేకరులతో చెప్పారు.

వారి నిజమైన బలాన్ని అంచనావేయడం కష్టమైనా, వారు ఉపద్రవంగా మారలేదని ఆయన అన్నారు.

అతివాద నాయకుని విమర్శ

కాలికట్, డిసెంబర్ 6— అతివాద నాయకుడు శ్రీ కె. ఎ. ఆర్. గోపాలన్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, తెల్లిచెరి, పూల్పల్లి పోలీసు స్టేషన్లపై దాడులు "మావో బోధలవల్ల విద్రోహం" అని అభివర్ణించారు.

"ఇట్టి గూండాయిజాన్ని విప్లవ చర్యగా భావించడం పొరపాటు" అని ఆయన అన్నారు.

వైనాడ్ ప్రాంతంలో చెదురుమదురుగా అల్లర్లు

కాలికట్, డిసెంబర్ 6— వైనాడ్ ప్రాంతంలో కడిచిన రెండు రోజులలో చెదురుమదురుగా దోపిడీలు జరిగినట్టు ఇక్కడికి వార్తలు అందాయి.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కాలికట్, డిసెంబర్ 6— కేరళ అంతటా శాంతిభద్రతలు పూర్తిగా భగ్నమైనాయని నిన్న ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. ఒ. బవా ప్రకటించారు.

కొంపాగోడూలేని ప్రజలు కూడా శాంతియుతంగా జీవించలేని పరిస్థితి ఉత్పన్నమైనట్టు ఆయన చెప్పారు.

మార్క్సిస్టులు తమ "విప్లవ" కార్యక్రమాన్ని అమలుపరచడానికి ఇట్టి కోవ నీయస్థితిని సృష్టించినట్టు ఆయన ఆరోపించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలలో కేసుల పెరుగుదల

శాసనసభకు నివేదిక సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— కమిషన్ పర్యవేక్షణలో వున్న కొన్ని పోస్టులను ఉద్యోగం మినహాయిస్తూ, అరుకేసుల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన సలహాను ఆమోదించలేదు.

ఈ వివరం కమిషన్ తన 1966–67 నివేదికలో పేర్కొన్నది. ఆనివేదిక మొన్న శాసన సభలో సమర్పితమైంది.

కమిషన్ పర్యవేక్షణ నుంచి మినహాయించబడిన పోస్టులలో పబ్లిక్ వర్క్సు శాఖకు చెందిన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు పోస్టు, అనాథ శరణాలయాలకు చెందిన జాయింట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్ పోస్టులు. ఉన్నాయి.

1965–66వ సంవత్సరంలో 321 కేసులలో వుండగా నివేదిక కాలంలో 450 కేసులు వున్నాయని వాటికి సంబంధించిన పట్టి నియమాలు ప్రభుత్వం సవరించిందని ఆ నివేదిక పేర్కొన్నది.

నియమాలను సవరించడం అన్నది ప్రస్తుత నిబంధనలపట్ల నానాటికి అసంతృప్తి పెరిగిపోతున్నదని విరూపిస్తున్నది. దీనిని నివారించాలని ఆ నివేదిక అభిప్రాయపడింది.

లాబొరేటరి ఫీజు తగ్గింపు

ఉస్మానియా యూనివర్శిటీ సిండికేట్ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 6— విద్యార్థులలో కొన్ని తరగతులకు చెందినవారికి లాబొరేటరీ ఫీజులలో 50 శాతం తగ్గింపును ఇవ్వడానికి ఉస్మానియా యూనివర్శిటీ సిండికేట్ నిశ్చయించింది.

మొన్న యూనివర్శిటీ ఆవరణలో జరిగిన సంఘటనల పట్ల విద్యార్థి సంఘ నాయకులు ఉపాధ్యక్షుని కలుసుకుని తమ విన్నాణాన్ని వ్యక్తం చేశారు.

రేపటి నుంచి తరగతులకు హాజరు కావడానికి పైన్సు కాలేజి విద్యార్థులు అంగీకరించినట్టు యూనివర్శిటీ వర్గాల నుంచి తెలుస్తున్నది.

ఫీజులు తగ్గింపు పొందడానికి అర్హతగల రెండు తరగతుల విద్యార్థులు: ఎటువంటి స్కాలర్‌షిప్పు పొందని విద్యార్థులు; లేక అయిదు వందలు గాని అంతకు మించిన ప్రీషిప్పులు పొందుతూ తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం నాలుగు వేలులేక అంతకు తక్కువ ఉన్నవారికి ఫీజు తగ్గింపు వర్తిస్తుంది

సానిక సంస్థలకు వినోదపుపన్ను వాటా హెచ్చింపు బిల్లు

ప్రతిపక్షం లేకుండానే ప్రథమపఠనం ముగింపు

హైదరాబాద్, డిసెంబర్ 6—వినోదపు పన్నులో స్థానిక సంస్థలకు 90 నుంచి 95 శాతం వరకు వాటా పెంచడానికి. అందులో రెండుశాతం చలనచిత్రాలు, కళలు సినిమాటోగ్రఫీలను ప్రోత్సహించడానికి గాను వేరే కేటాయించే విషయాలుగల బిల్లును మొన్న శాసనసభ అసమగ్రంగా చర్చించి ముగించింది.

బిల్లు మొదటి పఠనం ప్రతిపక్ష సభ్యులు లేకుండానే ముగిసింది.

అంతకు ముందుగా ప్రతిపక్ష సభ్యులు అభివృద్ధి పన్ను ముందుగానే చెల్లించే బిలుపై చర్చ జరుపుతూ వుండగా వాకౌట్ చేశారు.

ప్రతిపక్ష సభ్యులు తిరిగి రాగానే బిల్లు ప్రథమ పఠనం పూర్తి అయింది. మొదటి బిల్లు ఆమోదించబడింది.

సభ ముగిసే సమయానికి బిల్లు ద్వితీయ పఠనం కొనసాగుతున్నది.

తప్పుసర్టిఫికెట్లు ఇచ్చినందుకు ప్రభుత్వోద్యోగి బర్తరఫ్

హైదరాబాద్, డిసెంబరు 6—ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం. కోటేశ్వరరావును ఇటీవల ప్రభుత్వ సర్వీసు నుంచి డిస్‌మిస్ చేశారు.

వైద్య సౌకర్యాల నిమిత్తం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి ప్రభుత్వం నుంచి తీసుకొనడానికి కావలసిన డాక్టర్ సర్టిఫికెట్లను ఆయన కొందరు ప్రభుత్వోద్యోగులకు 'తప్పుడు'గా ఇచ్చినందుకు ప్రభుత్వం డిస్‌మిస్ చేసింది.

క్రమశిక్షణా చర్యలకొరకు ఏర్పరచబడిన ట్రిబ్యునల్ కేసును దర్యాప్తుచేసి డాక్టర్ కోటేశ్వరరావును దోషిగా నిర్ణయించింది.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లకు ఋణాలు మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబరు 6— 1968–69 కాలంలో బలిమెల ప్రాజెక్టుపై అయ్యే ఖర్చును భరించడానికి ఒరిస్సాకు రు. 70 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌కు రు. 13 లక్షల ఋణాలను కేంద్రఇరిగేషన్ మంత్రిత్వశాఖ మంజూరు చేసింది.

ఈ ఋణాలను 20 ఏళ్ళలోపుగా తిరిగి 15 వార్షిక వాయిదాలుగా చెల్లించాలి, వీటిపై వడ్డీ పాలీనా అయిదు ముప్పావు శాతం వుంటుంది.

లోకల్ లైబ్రరీ అథారిటీ ఉద్యోగులు

ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ వర్తింపుకు ప్రభుత్వ పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6— లోకల్ లైబ్రరీ అథారిటీ ఉద్యోగులకు కూడా ప్రావిడెంట్ ఫండు, పెన్షన్ సౌకర్యాలు కలుగజేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసనసభలో శ్రీ గోవర్ధన రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

అద్దె పద్ధతిపై రిక్షాలను రైతులకు ఏర్పాటు చేయడానికి ఆగ్రో ఇండస్ట్రీస్ సంస్థ ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్టు శ్రీ ఎ. మాధవరావు, శ్రీ సి వి. కె రావులతో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అన్నారు.

అధిక దళసాయాన్ని ఇచ్చే వరి వంట రకాలకు క్వింటాలుకు మూడు రూపాయలు బోనస్ డెలివరీ ఇస్తున్నట్టు ఆయన శ్రీ సత్యనారాయణరాజుతో అన్నారు.

తిరుమలలో రెండవ స్నానవాటికను 44 లక్షల వ్యయంతో కట్టించడం జరుగుతుందని, పని రెండేళ్ళలో పూర్తి అవుతుందని రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు బదులు చెప్పారు.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా, అమృతలూరు సమితి గ్రామంలోగల ప్రాథమిక పాఠశాలల పిల్లల మధ్యాహ్న భోజనాలకు ఇచ్చిన వాటిని ఆ గ్రామ సర్పంచ్ దుర్వినియోగపరచుకున్నారని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పై. వెంకటరావు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

250 పౌనుల పాలపొడి, 216 పౌనుల గోధుమపిండి, 27 పౌనుల నూనె దుర్వినియోగం అగా, వాటిక్రింద 780 రూపాయలు రెమిట్ చేయవలసిందిగా బి. డి. ఓ. అడిగారని, అయినా ఆ సర్పంచ్ సరకుచేయలేదని శ్రీ పి. వి. నరసింహారావు వివరించారు.

కేసును కలెక్టరు పోలీసులకు అప్పగించారు.

శ్రీ బి. కె. ఆచార్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—ప్రస్తుతం బ్రెజిల్‌లో ఇండియా రాయబారిగా వున్న శ్రీ బి. కె. ఆచార్య పాకిస్తాన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమితులైనారు. ఆయన వచ్చే జనవరిలో కొత్త పదవీ స్వీకారం చేస్తారు.

క్రీడాభిరామం

ఆస్ట్రేలియా—వెస్ట్ ఇండీస్ క్రికెట్ టెస్టు

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లకు 297 పరుగులు

బ్రిస్బేన్ డిసెంబరు 6—

ఆస్ట్రేలియా, వెస్ట్ ఇండీస్‌ల మధ్య ప్రారంభమైన మొదటి టెస్టు మ్యాచ్‌లో నేడు ఆట ముగిసిన సమయానికి వెస్ట్ ఇండీస్ జట్టు 9 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది.

కమెరో ఆరు పరుగులుచేసి గ్లిసన్ బౌలింగులో అవుట్ అయ్యాడు.

కారూ 83 పరుగులకు రన్ అవుట్ అయ్యాడు.

మూరెట్ బౌల్ చేయగా రోహన్ కన్హాయ్ 84 పరుగులు చేసి కారూ చేతిలో అవుటయ్యాడు.

సీమర్ నర్స్ నాలుగు పరుగులతోను, బుచ్చర్ 7 పరుగులతోను నాటవుట్‌గా వున్నారు.

టీ సమయానికి వికెట్ నష్టానికి 187 పరుగులు చేశారు.

బౌలింగ్ వివరాలు: మెకంజి 18–3–42–0 కాన్‌రీ 11–3–29–0 గ్లిసన్ 16–3–44–1 మూరెట్ 8–2–30–0 థామ్సన్ 4–17–10–0 స్టాక్‌పోల్ 6–2–23–0

ఆంధ్ర యూనివర్శిటీ

ఆంధ్ర యూనివర్శిటీ అంతర్ కళాశాల 'డి' మండలం నాల్గవ తేదీ ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, డిసెంబరు 6— ఆంధ్ర యూనివర్శిటీ అంతర్ కళాశాల "డి" జోన్ మొన్నటి పోటీ ఫలితాలు ఈ విధంగా వున్నాయి:

బ్యాడ్మింటన్ (ఫైన్స్) ఫైనల్స్: ఒంగోలు సి.ఎస్.ఆర్. కాలేజిని గుంటూరు ఎ.ఎల్.సి. ఎడ్యుకేషన్ కాలేజిజయించింది.

కబడ్డీ: (సెమిఫైనల్స్) వి. ఎస్. ఆర్. కాలేజి, తెనాలిని పి. వి. ఎస్. కాలేజి విడుదలలో జయించింది.

కొక్కో: సెమిఫైనల్స్: వి. ఎస్. ఆర్, కాలేజి తెనాలి విడుదలలో పి. వి. ఎస్ కాలేజిని జయించింది.

టేబుల్ టెన్నిస్: (ఫైనల్) గుంటూరు హిందూ కాలేజి టీంలు కాలేజిని జయించింది.

రాష్ట్ర బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

తణుకులో ఈ నెల 19 నుంచి 22 వరకు

తణుకు, డిసెంబరు 6— తణుకు యంగ్స్టర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 వ రాష్ట్ర బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు తణుకులో జరుగుతాయి.

వీటిని ఆంధ్ర అమెచ్యూర్స్ అసోసియేషన్ తణుకు వారు ఈ నెల 19 నుంచి 22 వరకు జరుపుతారు.

పోటీలలో పాల్గొనగోరే జట్లు డిసెంబరు 18 వ తేదీ సాయంత్రానికి ఆర్గనైజింగ్ కార్యదర్శిని కలుసుకొనాలి.

గుంటూరు జిల్లా ఆటలు పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు డిసెంబరు 6—సాంవత్సరిక ఆటలపోటీలు జిల్లాస్థాయిలో 19 నుంచి 22 వ తేదీ వరకు ఇక్కడ నిర్వహిస్తారని గుంటూరుజిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

"రైఫిల్ షూటింగ్"లో పోటీలు 16 వ తేదీన జరుగుతాయని, పాల్గొనదలచినవారు 14వ తేదీలోగా తమ దరఖాస్తులను శ్రీ ఎం. వి. కృష్ణారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టరుకు పంపవలసిన అయన వివరించారు.

"విస్తృత సమావేశం ప్రారంభంలో జాప్యానికి అమెరికాదే బాధ్యత"

—హానోయ్ ప్రతినిధి ఆరోపణ

పారిస్, డిసెంబర్ 6 —

వియత్నాం శాంతి చర్చలలో పాల్గొనే జాతీయ విమోచన సంఘటను స్వతంత్ర ప్రతిపత్తిగల పక్షంగా గుర్తించడానికి అమెరికా నిరాకరించడమే విస్తృత ప్రాతిపదికపై శాంతి చర్చలు ప్రారంభంకావడంలో జాప్యానికి కారణమని ఉత్తర వియత్నాం నిన్న ఆరోపించింది.

త్వరలో జరగనున్న శాంతి సంభాషణలు నాల్గుపక్షాలమధ్య సమావేశంగా పరిగణించడానికి అమెరికా నిరాకరించడం మరొక కారణమని హానోయ్ ప్రతినిధి విమర్శించారు.

విస్తృత శాంతిచర్చలకుఏర్పాట్లు జాతీయ విమోచన సంఘటన ప్రత్యేకపక్షం అన్న షరతుపై జరగాలని ఆయన అన్నారు.

విస్తృత ప్రాతిపదికపై శాంతి చర్చలు చేపట్టే వారాంతంలో జరగవచ్చునని క్లిష్టత చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ఉత్తరవియత్నాం ప్రతినిధి నిరాకరించారు.

విస్తృత ప్రాతిపదికపై జరిగే వియత్నాం శాంతి చర్చలకు సంబంధించిన ఒక అంశంపై హానోయ్ వాషింగ్టన్‌ల మధ్య అంగీకారం కుదిరింది.

ఈ సమావేశంలో ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలను అధికార భాషలుగా ఉభయులు అంగీకరించారు

ఉన్నత సలహాదార్లతో ప్రెసిడెంట్ జాన్సన్ చర్చలు

వియత్నాంలో రాజకీయ, సైనిక పరిణామాలను గురించి ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న రాత్రి వైట్ హౌస్‌లో ఉన్నత సంహాదార్లతో సంప్రతింపులు జరిపారు, దాదు.